# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

JAI BHEEM TV
GROUP OF ORGANISATIONS
01. Jai Bheem Telugu Daily News paper
02. Jai Bheem Enterprises
03. Jai Bheem Outsourcing Agency
04. Jai Bheem Payback to Society
05. SC Journalist Welfare Society
06. Jai Bheem Marraige Burao
07. Jai Bheem Business Development
08. Jai Bheem TV Puraskar Award
09. Jai Bheem Chitfund
10. Jai Bheem Dhalam Sena
11. South India Journalist Union

బరిగెల శివ

సంపుటి - 06 | సంచిక 127 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 04, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




## ఫోన్ పే

## కిల్లర్స్ చేతిలో..

# పాస్టర్ ఫోన్

**ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ సమావేశంలో సీఎం చంద్రబాబు గరం గరం**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

రోజుకో కొత్త రకమైన మలుపుతో కొలిక్కిరాదనుకునే కఠినమైన కేసును పరిపూర్ణంగా విచారిస్తూ కొలక్కి తీసుకొచ్చే క్రమంలో పురోగతిని రప్పిస్తూ పారదర్శకాన్ని ప్రదర్శిస్తున్నదానిని అభినందించాలని దానికి ప్రధానంగా పోలీసు ఉన్నతాధికారి ఐజి అశోక్ కుమార్ కారణమంటూ డాక్టర్ బరిగెల శివ అభినందించారు. పాస్టర్ మృతి పట్ల క్రైస్తవ ప్రపంచమంతా భిన్నభిప్రాయాలను వ్యక్తపరుస్తూ జరిగిన సంఘటన పట్ల ఎటు తేల్చుకోలేక అసాంఘిక శక్తులు అసాంఘిక కిల్లర్స్ కుట్రలను ఛేదించే క్రమంలో క్రైస్తవ సమాజం ప్రదర్శించిన ఐక్యతను, క్రమశిక్షణను, శాంతి, సమాధానాన్ని, ఓపికను, ప్రార్థనలను, సహవాసాలను శాంతి ర్యాలీలను,అన్నిటికి మించి సోషల్ మీడియాలో భయంకరమైన బూతు పదజాలాల కామెంట్స్ ఎదురుదాడులను తట్టుకొని శాంతియుత పోరాటాన్ని కొనసాగించడాన్ని తన జీవితంలో ఎన్నడూ చూడలేదన్నారు. హత్య విషయానికి వస్తే నేను నిర్వహిస్తున్న లైవ్ న్యూస్ లో చాలా మట్టుకు పాస్టర్ మృతి పట్ల ఎక్కువ శాతం హత్య జరిగిన విధానాన్ని బలపరిచినట్లు తెలిపారు. వ్యాపార రంగంలోనూ పరిచర్య రంగంలోనూ క్రమశిక్షణ రంగంలోనూ సేవా రంగంలోనూ తనకు

- మిగతా 2లో..

హత్యలో కీలకం కిల్లర్ దగ్గర ఉన్న ఆధారాలే

వైన్ షాప్ లో రెండు ఫోన్‌ల ఆపరేటింగ్ కీలకం కాబోతుంది

కిల్లర్ చుట్టూ తిరుగుతున్న పాస్టర్ హత్య కేసు మిస్టరీ

కీలక ఆధారాలు సేకరిస్తున్న ఐజి అశోక్ కుమార్

మహాసేనా రాజేష్ కేసును తప్పుదోవ పట్టిస్తున్నాడు


సీఐ మీద చర్యలు తీసుకోమని డిఎస్పీకి వినతిపత్రం ఇచ్చి సీఐతోనే కుమ్ముక్కు అయ్యాడా?

కేసు నిర్ధారణ ఐనాక ఎవ్వరిని వదిలిపెట్టం కఠినంగా శిక్షిస్తాం : మంత్రి నారా లోకేష్

ఒక్కసారిగా యూటర్న్ తీసుకున్న బేవర్స్ యూట్యూబ్ ఛానల్స్

కసిధీర ప్రచారం చేశారు అసలు విషయాలు తెలిశాక మథన పడుతున్నారు : డాక్టర్ బరిగెల శివ

## సుప్రీం తీర్పుతో సెంట్రల్ వర్సిటీ విద్యార్థుల హర్షం



హైదరాబాద్, ఏప్రిల్3(జై భీమ్ న్యూస్): కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో విద్యార్థులు సంబురాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలు విరమించుకోవాలని విద్యార్థులు సూచించారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుకునేందుకు పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

## సుప్రీం తీర్పు విద్యార్థుల విజయం: కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్3(జై భీమ్ న్యూస్): కంచ గచ్చిబౌలి పర్యావరణ పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల విజయం. విద్యార్థుల నిస్వార్థ నిరంతర స్ఫూర్తివంతమైన పోరాటం వల్లనే ఈ సానుకూల తీర్పు వచ్చింది. కంచ గచ్చిబౌలి భూముల పరిరక్షణ కోసం మద్దతు ఇచ్చిన ఉద్యమకారులు, సెలబ్రెటీలు, పర్యావరణ ప్రేమికులు, మీడియా, సోషల్ మీడియా.. ప్రతి ఒక్కరికీ విద్యార్థుల తరపున ధన్యవాదాలు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## వక్ఫ్ బోర్డు తీరుపై హైకోర్టు ఆగ్రహం

ఖురాన్ స్ఫూర్తికి విరుద్ధమన్న జడ్జి

వివరాలు 2లో

## రాష్ట్రంలో పలుచోట్ల వర్షం

ఉరుములు,మెరుపులతో భారీ వాన

పాలమూరు జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి


హైదరాబాద్‌లో భారీ వర్షంతో పలు ప్రాంతాలు జలమయం

ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల ఇక్కట్లు

అధికారులను అప్రమత్తంచేసిన సిఎం రేవంత్

నగరంలో తక్షణ చర్యలు చేపట్టాలన్న మంత్రి పొన్నం

5





## డ్రోన్ కార్పొరేషన్ స్వతంత్ర విభాగంగా ఏర్పాటు

అనకాపల్లి జిల్లాలో క్యాపిటివ్ పోర్టుకు అనుమతి

ప్రీమియం హోటళ్ల బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు

మీడియా నూతన అక్రిడేషన్ల నిబంధనలకు ఆమోదం

ఎపి కేబినేట్‌లో పలు అంశాలపై చర్చ

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# డ్రోన్ కార్పొరేషన్ స్వతంత్ర విభాగంగా ఏర్పాటు

**అనకాపల్లి జిల్లాలో క్యాపిటివ్ పోర్టుకు అనుమతి**
**ప్రీమియం హోటళ్ల బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు**
**మీడియా నూతన అక్రిడేషన్ల నిబంధనలకు ఆమోదం**
**ఎపి కేబినేట్‌లో పలు అంశాలపై చర్చ**

**అమరావతి,ఏప్రిల్3(జై భీమ్ న్యూస్):**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. డ్రోన్ కార్పొరేషన్ స్వతంత్ర విభాగంగా ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. అనకాపల్లి జిల్లాలో క్యాపిటివ్ పోర్టుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. విద్యుత్ శాఖలో రూ.710 కోట్ల రుణం కోసం హడ్కోకి ప్రభుత్వ గ్యారెంటీ ఇస్తూ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. సాగర్ ఎడుమ కాలువ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీలో త్రీస్టార్ సహా ఇతర ప్రీమియం హోటళ్ల అభివృద్ధికి బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖల్లో వివిధ జీవోల రేటిఫికేషన్‌కు కూడా ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మీడియా అక్రిడేషన్ల నూతన నిబంధనలకు ఆమోదం తెలిపింది. నాగార్జునసాగర్ ఎడమ కాలువపై చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భాగంగా వెంపాడులో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సుమారు రూ.45 కోట్ల నిధుల మంజూరుకు ఆమోదం తెలిపింది. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును జలహారతి కార్పొరేషన్ పేరిట ప్రత్యేక వాహక ప్రాజెక్టుగా పరిగణిస్తూ ఎపి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్‌ను (ఏపీడీసీ) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటె-డ్ (ఏపీఎస్ఎఫ్ఎల్) నుంచి విడదీసి స్వతంత్ర సంస్థగా ఏర్పాటు- చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో డ్రోన్ సంబంధిత అంశాలన్నింటికీ నోడల్ ఏజెన్సీగా ఏపీడీసీ వ్యవహరించనుంది. యువజన, పర్యాటక శాఖ జీవోల ర్యాటిఫికేషన్‌కు ఆమోదం తెలిపింది. జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు- చేసేందుకు ఆమోదం. జలహారతి కార్పొరేషన్ ద్వారా పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు రూపకల్పనకు ఆమోదం ఇచ్చింది. ఈ సమావేశంలో డిప్యూటీ-సిఎం పవన్ కళ్యాణ్, ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వివిధశాఖల మంత్రులు, ప్రభుత్వ ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు తీరుపై హైకోర్టు ఆగ్రహం

**ఖురాన్ స్ఫూర్తికి విరుద్ధమన్న జడ్జి**

**హైదరాబాద్,ఏప్రిల్3(జై భీమ్ న్యూస్) :**

దేశవ్యాప్తంగా వక్ఫ్ బోర్డుపై చర్చ జరుగుతున్న వేళ దాని తీరుపై తెలంగాణ హైకోర్టు సీరియస్ అయ్యింది. దివ్య ఖురాన్ స్ఫూర్తిని వక్ఫ్ బోర్డు విస్మరించిందని జస్టిస్ నగేశ్ భీమపాక ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను వక్ఫ్ బోర్డు అమలు చేయక పోవడంపై సీరియస్ అయ్యారు. పేదల పక్షాన వక్ఫ్ బోర్డు పనిచేయట్లేదని జస్టిస్ నగేశ్ తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా పవిత్ర ఖురాన్‌లోని పేరాలను జస్టిస్ నగేశ్ భీమపాక ఉటంకించారు. పాదరక్షలు విడిచి ఖురాన్‌లోని అంశాలు చదివి వినిపించారు. అలాగే పిటిషనర్లు సైతం ఖురాన్ స్ఫూర్తిని మరిచిపోయారని వ్యాఖ్యానించారు. వక్ఫ్‌బోర్డుపై హైకోర్టులో గతేడాది పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. ముఖ్యంగా ఇబాదత్‌ఖానాను స్వాధీనం చేసుకోవాలని పిటిషినర్ కోర్టును ఆశ్రయించారు. అయితే ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. గతేడాది మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇబాదత్ ఖానాను స్వాధీనం చేసుకోవాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అలాగే ఇబాదత్ ఖానా నిర్వహణకు కమిటీ- వేయాలని సూచించింది. ఈ నిర్వహణ కమిటీ-లో ఈక్వల్ మెంబర్స్‌కు చోటు- కల్పించాలని ఆదేశించింది. అయితే హైకోర్టు ఇచ్చిన తీర్పును వక్ఫ్ బోర్డు పెడచెవిన పెట్టింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించింది. దీనిపై పిటిషనర్ మరోసారి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది. వక్ఫ్ బోర్డు తీరుపై మండిపడింది.

# తిరుపతి-పళని బస్ సర్వీస్ ప్రారంభం

**పుణ్యక్షేత్రాల సందర్శనకు మంచి అవకాశం**
**మంగళగిరిలో ప్రారంభించిన డిప్యూటి సిఎం పవన్**

**అమరావతి,ఏప్రిల్3(జై భీమ్ న్యూస్):**

తిరుపతి - పళని బస్సు సర్వీసును డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవం చేశారు. భక్తుల అవసరాలను అర్థం చేసుకున్నాను.. అందుకే తిరుపతి-పళని బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నాం అన్నారు.. మంగళగిరి జనసేన కార్యాలయంలో తిరుపతి - పళని బస్సు సర్వీస్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.. ముఖ్య అతిథిగా డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ హాజరుకాగా.. ఈ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎండీ ద్వారకా తిరుమలరావు పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వేద ఆశీర్వచనం చేశారు వేద పండితులు.. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. మురుగన్ ఆలయాల సందర్శనలో భాగంగా పళని ఆలయానికి వెళ్లినప్పుడు కొందరు భక్తులు తిరుపతి బస్సు కావాలని విజ్ఞప్తి చేశారు.. భక్తుల విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లగానే ఆమోదించారు.. తిరుపతి - పళని బస్సు సర్వీస్ ప్రారంభించటం ఆనందకరంగా ఉందన్నారు.. మురుగన్ భక్తుల కోరిక బలీయంగా ఉంది కాబట్టే అనుకున్న అర గంటలోనే శాంక్షన్ వచ్చింది.. ఇది భక్తులకు చాలా సౌకర్యంగా ఉంటుంది.. ఎంతో కాలంగా పళని వాసులు తిరుపతి బస్సు సర్వీస్ కోసం ఎదురు చూశారు.. ఫిబ్రవరిలో నేను వెళ్లిన సమయంలో భక్తుల అవసరాలను అర్థం చేసుకుని బస్సు ఏర్పాటు- చేశాం అన్నారు.. కొత్త సర్వీస్ తో ప్రయాణ సమయం తగ్గుతుంది.. ఈ బస్సుతో సమీప ఆలయాలు కూడా సందర్శించవచ్చు.. ఈ బస్సు వల్ల రెండు ప్రాంతాల భక్తులకు ఉపయోగకరంగా ఉంటు-ంది.. బస్సు సర్వీస్ కు తోడ్పడిన సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్..ధన్యవాదాలు తెలిపారు



# కిల్లర్స్ చేతిలో పాస్టర్ ఫోన్

మొదటి పేజీ తరువాయి



తిరుగులేదని నిరూపించుకున్న పాస్టర్ ప్రవీణ్ పగడాలను అతి కిరాతకంగా హతమార్చడం దారుణమన్నారు. పాస్టర్ మృతి జరిగిన సంఘటనలో ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్ సీసీ కెమెరాలో బంధించబడిన వ్యక్తులను ఎందుకు బయటకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. రోడ్డుపైనున్న సీసీ కెమెరా అంత స్పష్టంగా కనిపిస్తున్నప్పుడు క్రిమినల్స్ ను ఎందుకు దాస్తున్నారంటూ సూటిగా అడిగారు. పోలీస్ అధికారులకు దొరకని ఆధారాలు సోషల్ మీడియా ఐడి దారులతోపాటు ఐదారు యూట్యూబ్ ఛానల్స్ మూడు ప్రధాన చానల్స్ లకు ఎలా లభిస్తున్నాయంటూ వాటిని పదేపదే గంటల తరబడి చూపిస్తూ సమాజాన్ని ఎంత వక్ర కోణంలో తప్పుదోవ పట్టిస్తున్నారో వాళ్లకే తెలియాలన్నారు. తప్పుడు ప్రచారాలను ప్రచారిస్తున్న ప్రతి ఒక్కరు నిజాయితీని పసిగట్టే రోజు తప్పకుండా వస్తుందని ఆశిస్తున్నానన్నారు. సత్యాన్ని ప్రచురించాల్సిన మేధావులంతా 90 శాతం అసత్యపు ప్రచారాలను ప్రచురిస్తుండడం వాటినే సభ్యసమాజం నిజమని నమ్మక తప్పడం లేదన్నారు.

**కిల్లర్ దగ్గర ఆధారాలే కీలకం..**

ఒకడు మార్ట్ లో మరొకడు వైన్స్ లో అచ్చం పాస్టర్ వేషధారణ రూపంలో అద్భుతంగా నటిస్తూ మందును కొనుగోలు చేసిన తీరు అడ్డంగా బుక్ చేసిందన్నారు. మొదటి కిల్లర్ రెండవ కిల్లర్లు వైన్ షాపులలో మందు కొనుగోలు చేసిన దగ్గర రెండు ఫోన్లను ఉపయోగించినట్లు స్పష్టంగా కనిపిస్తుండగా దానిని పసిగట్టకుండాను ప్రతి ఒక్కడు మందు కొనుగోలు చేశారు అనే ప్రస్తావిస్తున్నారే తప్ప చేతిలో ఒకటి జేబులో మరొకటి రెండు ఫోన్లు కిల్లర్స్ ఉపయోగించారని అవి ఎక్కడివని ఎవ్వరూ ప్రశ్నించడం లేదన్నారు. ఒక పేరు మోసిన జర్నలిస్ట్ ఐతే గొంతు చించుకొని టీవీ ముందు కూర్చొని అరుస్తున్నారన్నారు. అదే కిల్లర్స్ మరణాయుధాలతో, కర్రలతో పాస్టర్ను బలంగా కొట్టి చంపినట్లుగా సంఘటన స్థలంలో ఆనవాళ్లు విస్ఫుటంగా కనిపిస్తున్నాయన్నారు. పోస్టుమార్టం ప్రాథమిక నివేదికలో కూడా బలమైన గాయాలు ఉన్నాయని స్పష్టంగా తేలిపోయిందన్నారు. వైన్ షాపులో మందు కొనుగోలు చేసిన కిల్లర్ ను పోలీస్ కస్టడీలోనికి తీసుకొని తనదైన శైలిలో విచారించినట్లయితే 90శాతం కేసును చేదించినట్లేనన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సమాజంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల సంపాదించుకున్న అఖండమైన పేరు ప్రఖ్యాతలను నామరూపం లేకుండా చేయాలనే ఉద్దేశంతోనే పేరు మోసిన మీడియా వక్రబుద్ధిని ప్రదర్శిస్తున్నారన్నారు.ఒక రకంగా చెప్పాలంటే సామాన్యుడు కూడా అలాంటి మీడియా యజమానుదారులను చూసి మొఖం మీద ఉమ్మేసే విధంగా దూషించుకుంటున్నారని అలాంటి సందర్భాల్లో వక్రబుద్ధి కలిగిన మీడియా యజమానుదారులు మొఖం ఎక్కడ పెట్టుకోవాలో తెలియక ఆగమవుతున్నారన్నారు. దానితోపాటు పాస్టర్ మొబైల్ ఫోరెన్సిక్ విచారణను కొనసాగించాల్సిన పోలీసు అధికారులు కిల్లర్స్ ఫింగర్ ప్రింట్స్ ను పసిగట్టక ముందుకే పాస్టర్ మొబైల్ ను ఉపయోగించి కిల్లర్స్ ఆనవాలను లేకుండా చేశారన్నారు. ఐనప్పటికీ తన మొబైల్ రోజంతా ఎన్ని టవర్ లొకేషన్స్లో తిరిగిందో సునాయాసంగా పసిగట్టగలమన్నారు. మొదటినుండి మొత్తుకునేది ఏమిటంటే పాస్టర్ మొబైల్ తో పాటు సేమ్ టవర్ లొకేషన్స్ లో ఇతర మొబైల్ నెంబర్స్ ఏమున్నాయి ఎంతసేపు ఉన్నాయి? ఎక్కడెక్కడ తిరిగాయి అన్నది వెలుగులోనికి రావాల్సిందన్నారు. పాస్టర్ చుట్టూ తిరిగిన కార్లు 300 సీసీ కెమెరాలలలో ప్రతి గంటకు ఎక్కడెక్కడ తిరిగాయో ఎక్కడ ఆగాయో స్పష్టంగా తేలాలన్నారు. కనీసం పాస్టర్ చేతి వేలికి ఉన్న ఉంగరాలను (ఒకటి ప్లాటినం రెండవది వజ్రపు) దొంగిలించింది ఎవరు ఎక్కడ దొంగిలించారో పోలీస్ అధికారులు ఇప్పటివరకు చేదించలేదన్నారు. చేతికున్న ఉంగరాలు దొంగిలించబడ్డాయి అన్నప్పుడు అది హత్య ఆనవాళ్లు కాకపోతే యాక్సిడెంట్ ఎలా అవుతుందని సూటిగా అడిగారు.సోషల్ మీడియాలో చూపించబడుతున్న తాగుబోతు కిల్లర్స్ వీడియోలను ముందు పది కిలోమీటర్లు తర్వాత పది కిలోమీటర్లు ప్రతి ఏరియాను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలను బయటపెట్టాలన్నారు.అంతర్జాతీయ క్రిమినల్స్ ,అంతర్జాతీయ దొంగలు ,తీవ్రవాదులు సైతం,ఊగుతూ బైక్ నడిపిన కిల్లర్స్ ముందు పనికిరారన్నారు. పోలీస్ అధికారులు ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా సమాజంలో పోలీసు రక్షణ కనీసం బ్రతికుందనే విధంగా విచారణ వేగవంతం చేసి హత్య కోణాన్ని చేదించాలన్నారు.

**జెస్సికా పగడాల మానవత్వం అత్యుత్తమం..**



ప్రధానంగా పాస్టర్ హత్య పట్ల మొదటి నుండి క్షేత్రస్థాయి అనుమానం వ్యక్తపరిచిన నేను అందరిలాగే సాధారణంగా ఉండిపోయానని కానీ సికింద్రాబాద్ టు చర్చిలో పాస్టర్ ప్రవీణ్ పగడాల పార్థివదేహాన్ని చూశాక ఇది ముమ్మాటికి హత్యేనని నా మనసులో అనుకొని హత్య కారణాలు క్షుణ్ణంగా పరిశీలించాక ఏదేమైనా నిజాయితీని వెలుగులోనికి తీసుకురావడానికి నా వంతు ప్రయత్నంగా జై భీమ్ టీవీ పత్రిక యజమానిగా నిరంతర కృషి ఒంటరి పోరాటం చేస్తూనే ఉన్నానన్నారు. ఎవరు ఊహించలేని నిజదారాలను వెలుగులోనికి తీసుకొచ్చే క్రమంలో పత్రికలో ఒకవైపు ప్రత్యేక కథనాలు రాస్తూనే టీవీలో నేషనల్ లైవ్ న్యూస్ ద్వారా ప్రజాభిప్రాయాలను సేకరిస్తూ చర్చ నిర్వహించడం ద్వారా కేసును 90శాతం హత్యగా నిర్ధారణకు వచ్చినట్లు లైవ్ టీవీ ద్వారా నిర్వహించిన ప్రజాభిప్రాయంలో వెల్లడైందన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల సతీమణి జెస్సికా పగడాల బుధవారం మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రేమ కలిగిన వారు కనుక మనము ప్రేమ కలిగి ఉండాలని తెలిపారన్నారు. జీసస్ క్షమించే గుణం కలవారు గనుక మనము కూడా క్షమించాలన్నారు తన భర్త పాస్టర్ ప్రవీణ్ పగడాల తన కుటుంబ పరంగా మంచి భర్తతోపాటు తన పిల్లలకు మంచి తండ్రిగా తన జీవితాన్ని నిలబెట్టుకున్నారన్నారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడే ఆలోచన తనకు లేదంటూ తెలుపుతూ తన భర్త మరనాంతరం సోషల్ మీడియాలో ప్రచారం చేసిన విధానం తన కుటుంబాన్ని ఎంతో మనోవేదనకు గురి చేసిందని తెలిపారన్నారు. తన కుటుంబానికి శాంతి సమాధానం కావాలంటూ తన భర్త పై అసత్యపు ప్రచారాలను దయతో మానండి కోరినారు. తన భర్త నడిచిన మార్గంలోనే సువార్తను, ప్రజా సేవను తప్పకుండా కొనసాగిస్తామని తెలిపారన్నారు.

**ఐటీ మంత్రి నారా లోకేష్ అదిరిపోయే స్పందన..**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల సంఘటన విషయంపై మాట్లాడుతూ పోలీస్ అధికారులు కేసును పూర్తి విచారణ కోణంలో విచారించి కేసును చేదించాలని పోలీసు ఉన్నతాధికారులకు సూచించడమే కాకుండా రాజకీయ నాయకులు మంత్రులు ఎవరైనా కేసు విషయంలో పోలీస్ అధికారులతో సంభాషించొద్దని తెలుపుతూ కేసులో ఎంతటి నాయకుల పాత్ర ఉన్న కఠినంగా శిక్షించి ప్రభుత్వం పరువు కాపాడుకుంటామని తెలిపారు. పత్రిక సమావేశంలో మంత్రి నారా లోకేష్ ను పాస్టర్ ప్రవీణ్ పగడాల సంఘటనపై విలేకరి ప్రశ్నించగా మంత్రి ఘాటుగా స్పందిస్తూ. సంఘటన జరిగిన పరిస్థితి చాలా దురదృష్టకరమని కానీ ప్రతిపక్షాలు దాన్ని రాజకీయం చేయడం సరైనది కాదన్నారు. కేసులో టిడిపి వైఎస్ఆర్సిపి బిజెపి జనసేన నాయకులు ఎంతటి వారున్నా సహించబోమని చట్టం పరిధిలో అందరు సమానమే అంటూ కేసు విచారణ తదనంతరం కఠినమైన చర్యలు తీసుకుంటామని ఖచ్చితమైన హామీయిచ్చారన్నారు. నిజాయితీగా, నిష్పక్షపాతంగా కేసు విచారణను కొనసాగించాలని పోలీస్ అధికారులకు ప్రభుత్వం ఆజ్ఞాపించింది అని తెలుపుతూ పాస్టర్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా సీరియస్ గా ఉన్నారని గుర్తుకుచేశారు.

**మహాసేన రాజేష్ కు జై భీమ్ చైర్మన్ బహిరంగ సవాల్..**





పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య కేసును తప్పుదు పట్టించడంలో కీలక పాత్ర పోషిస్తున్న మహాసేన రాజేష్ కు జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ పరిగెల శివ వందలకాల ప్రశ్నలతో సమాధానాలు చెప్పాలని బహిరంగంగా సవాల్ విసిరారు.

పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య కేసును రాజేష్ రాజకీయం చేస్తున్నదున్నది నిజం కాదా!.

సంఘటన జరిగిన రోజు మంత్రి నారా లోకేష్ యాక్సిడెంట్ అని ట్విట్టర్ వేదికగా ఎందుకు ట్వీట్ చేశారూ..... తర్వాత ఎందుకు డిలీట్ చేశారు మీరేమైనా తనకి చెప్పారా.....

సంఘటన జరిగిన రోజు సీఐపై చర్యలు తీసుకోవాలని డిఎస్పీ గారికి వినతి పత్రం ఇచ్చారు దాని సంగతి ఎంతవరకు వచ్చింది..... మర్చిపోయారా.....

పోస్టుమార్టం రిపోర్ట్ రాకముందే పాస్టర్ ప్రవీణ్ పగడాల మద్యం సేవించారని మీరు ఎలా నిర్ధారణకు వచ్చారు.

ప్రవీణ్ పగడాల చేతి వేలి ఉంగరాలు ఎవరు దొంగిలించారో మీకు ఏమైనా తెలుసా......

పోలీస్ ఉన్నత అధికారి ఐజి అశోక్ కుమార్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోస్ తో మాకు సంబంధం లేదని బహిరంగ ప్రకటన చేశారు. వాటిని మీరు ఎలా నమ్మి ప్రచారం చేస్తున్నారు.

యాక్సిడెంట్ అనడానికి మీ గుండె మీద చేయి వేసుకొని ఒక్క ఆనవాలు చూపెట్టండి. హత్య అని నిరూపించడానికి వంద ఆధారాలు మేము చూపిస్తాం.....



వైన్ షాపులో మందు కొన్నారని డూప్లికేట్ కిల్లర్ తో వీడియో తీయించి ప్రయోగం చేయించిన వ్యక్తులు ఎవరో మీకు ఏమైనా తెలుసా. మందు కొన్న వ్యక్తి దగ్గర రెండు మొబైల్స్ ఎలా ఉన్నాయి. పోలీస్ అధికారులు సంఘటన స్థలంలో ఒకే ఒక్క మొబైల్ ని పట్టుకున్నారు. మిగతా మొబైల్ ఎవరిది ఆ కిల్లర్ ఎవరు నీకేమైనా తెలిస్తే వివరించగలరు.

మీరు చూపించిన సీసీ కెమెరాల లోనే హెల్మెట్ పై సింబల్ కలదు వైన్ షాపులోని వ్యక్తి ధరించిన హెల్మెట్ కు కనిపించడం లేదు వైన్ షాప్ లోని వ్యక్తికి ఆ హెల్మెట్ మీరే కొనిచ్చారా.....

విచక్షణ రహితంగా ముఖంపై తలపై షోల్డర్ పై బలమైన గాయాలు ఉన్నవని ప్రైమ్ ఎఫెన్సీ ఆఫ్ నివేదిలో ఎగ్జిక్యూటివ్ మేజస్టేట్ (ఎమ్మార్వో) నివేదికను పోలీస్ అధికారులతో పాటు నీ ముందే రాసారూగా అది తప్పా.... ఆ నివేదికను సోషల్ మీడియాలో పెట్టగలవు.

పోస్టుమార్టం నివేదిక రాకముందే అన్ని సోషల్ మీడియాలో మద్యం సేవించి పడిపోయాడని మీరు మీ సహచర సోషల్ మీడియా మిత్రులు ఏ విధంగా నిర్ధారణకు వచ్చారు. ప్రవీణ్ పగడాల అకౌంట్లో కెళ్ళి డబ్బులు తర్జుమా చేసిన వ్యక్తులు ఎవరు.? మీకేమైనా తెలిస్తే చెప్పగలరు. పోస్టుమార్టం ప్రైమరీ నివేదికలో ప్రవీణ్ పగడాల పార్థివ దేహం పై బలమైన గాయాలు ఉన్నాయని స్వయంగా ఐజి స్థాయి లాంటి పోలీస్ అధికారి పత్రిక సమావేశంలో ఒప్పుకున్నారు. తదుపరి ఎఫ్ఎస్ఎల్ నివేదిక రావాల్సి ఉండగా దాన్ని మీరు ఏమైనా మార్చే ప్రయత్నంలో ఉన్నారా?.

మూడు కోణాల్లో జరుగుతున్న పోలీస్ అధికారుల కేసు విచారణను సోషల్ మీడియా వేదికగా తాగుబోతు వీడియోలను చిత్రీకరించి బంగారం లాంటి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిని దూషిస్తున్నారు ఇదెక్కడి న్యాయం. రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు మతాల మధ్య కల్లోలాలు సృష్టించబడడం ఇకనైనా ఆపాలి.

మీకు ప్రవీణ్ పగడాలది హత్య.... ఆక్సిడెంట్ .... అనే అనుమానం బలంగా ఉన్నప్పుడు నీ యూట్యూబ్ ఛానల్ లో డిబేట్ నిర్వహించండి తెలిపోద్ది.

న్యాయం కోసం పోరాటం చేస్తున్న పాస్టర్లను నోటికొచ్చినట్లు దూషిస్తున్నారు.... మీరు ప్రవీణ్ పగడాల వైపా హత్య చేసిన కిల్లర్ల వైపా లేదా మహాకూటమి ప్రభుత్వం వైపా స్పష్టత ఇవ్వండి. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు నారా లోకేష్ పత్రికా సమావేశంలో విలేకరి అడిగిన ప్రశ్నకు ప్రవీణ్ పగడాల హత్య కేసులో ఎంతటి వ్యక్తులు ఉన్నా సహించబోము కఠినంగా శిక్షిస్తామని అన్నారు దాన్ని మీరు ఏమైనా విన్నారా. మీరు మాట్లాడింది సత్యం మిగతా వాళ్ళు మాట్లాడింది అసత్యం అనే కోణంలో మొండి వాదనను మానండి....అన్ని మతాలు అన్ని ధర్మాలు చెప్పేది ఒకటే తప్పు చేసినవాడు ఎప్పటికైనా శిక్ష అనుభవించక తప్పదు అది మీరైనా నేనైనా ఇంకెవరైనా అని తెలుపుతూ ఇకనైనా గుర్తిస్తారని ఆశిస్తున్నానని హితవుపలికారు.



# సంపాదకీయం

## అణుకుంపటితో మానవాళికి ముప్పు

కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తరవాత సంస్కరణలు వేగవంతం చేసింది. ప్రధాని మోడీ అమెరికా కనుసన్నలలో నడుస్తున్నారు. అందులో భాగంగానే అణు విద్యుత్ ప్లాంట్‌కు 2 వేల ఎకరాల భూమిని కేటాయించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి హుకుం జారీచేసింది. నాడు శ్రీకాకుళం జిల్లా కొవ్వాడ తీర ప్రాంతంలో అణు విద్యుత్ కేంద్రానికి అడుగులు వేస్తే నేడు అనకాపల్లి జిల్లాలో మరో అణు విద్యుత్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అందులో 2800 మెగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి చేస్తామని ప్రకటించింది. ఇది కూడా నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్.టి.పి.సి) ఆధ్వర్యంలో జరుగుతుంది. చేతికి మట్టి అంటకుండా సరికొత్త నాటకాన్ని కేంద్ర ప్రభుత్వం మొదలెట్టింది. అణు విద్యుత్ ప్లాంట్ వల్ల తలెత్తే పరిణామాలు, జరిగే ప్రమాదాలతో మానవాళికి ఎలాంటి ముప్పు వాటిల్లుతుందనేది ప్రపంచ ప్రజలకు అవగాహన వుంది. ప్రపంచంలో అణు విద్యుత్ ప్లాంట్ల ప్రమాదాలు చాలా విధాలుగా జరిగాయి. వాటి ప్రభావాలూ తీవ్రంగా ఉన్నాయి. ముఖ్యంగా మూడు ప్రధాన అణు ప్రమాదాలు చరిత్రలో గుర్తించబడ్డాయి. ఇవి 1. చెర్నోబిల్ ప్రమాదం (1986, సోవియట్ యూనియన్ ప్రస్తుత ఉక్రెయిన్), 2. త్రీ మైల్ ఐలాండ్ ప్రమాదం (1979, అమెరికా), 3. ఫుకుషిమా ప్రమాదం (2011, జపాన్). చెర్నోబిల్ ప్రమాద ప్రభావం వల్ల రెండు లక్షల మంది వరకు మరణించి ఉండవచ్చని అంతర్జాతీయ పర్యావరణ సంస్థ గ్రీన్ పీస్ నివేదిక పేర్కొంది. లక్షలాది మంది ఆరోగ్య సమస్యలకు (క్యాన్సర్, జనన లోపాలు) గురవగా, భారీ స్థాయిలో భూమి, నీరు కలుషితమైంది. త్రీ మైల్ ఐలాండ్ ప్రమాదంతో అణు విద్యుత్‌పై ప్రజల్లో భయం పెరిగింది. అమెరికాలో అణు ప్లాంట్ల నిర్మాణం మందగించింది. రేడియేషన్ వల్ల ఆరోగ్య సమస్యలు (క్యాన్సర్, జనన లోపాలు) తలెత్తాయి. భూమి, నీరు, గాలి కలుషితమయ్యాయి. వేలాది మంది ఇళ్లు వదిలిపెట్టి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫుకుషిమా ప్రమాదం వల్ల వేల మంది ఆ స్థలం విడిచి వెళ్లాల్సి వచ్చింది. ఫలితంగా జపాన్ అణు విద్యుత్ వ్యూహంలో మార్పులు చేసుకుంది. అణు విద్యుత్ ప్లాంట్ ఎంత ప్రమాదకరమైనదో అంతర్జాతీయ ఘటనలు తెలియజేస్తున్నాయి. ఐస్‌లాండ్, చెర్నోబిల్, ఫుకుషిమా ప్రమాదాలు అనేక గుణపాఠాలు నేర్పుతున్నాయి. ఇలాంటి ఉదంతాల తరువాత 22 దేశాలలో 108 అణు విద్యుత్ ప్రాజెక్టులు నిలిపివేశారు. ఒక మోగా వాట్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌కు 20 కోట్ల నుండి 25 కోట్ల వరకు పెట్టుబడి అవుతుంది. 2800 మెగావాట్ల పవర్ ప్లాంట్‌కు సుమారు 50 వేల కోట్లు అవసరం అవుతుందని అంచనా. అందరూ వద్దనుకుంటే భారత దేశంలో ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో ఎందుకు పెట్టాలని అనుకుంటున్నారు? తీర ప్రాంతంలో అణు విద్యుత్ కేంద్రాలకు ఇక్కడ ప్రభుత్వాలు మొగ్గు చూపుతున్నాయి. ఒకవైపున పర్యావరణానికి మరొకవైపున ప్రజలకు భద్రత లేని అణు విద్యుత్ ఎవరికోసం? కొన్ని రాష్ట్రాలు అణు విద్యుత్‌ను వ్యతిరేకిస్తుంటే ఆంధ్ర పాలకులకు అంత భ్రమలు ఎందుకు? మొన్న కొవ్వాడ నేడు అనకాపల్లి కేంద్రాలుగా అణు విద్యుత్ ప్లాంట్ పెట్టాలని ఆలోచనలు ఎందుకు వస్తున్నాయి. కరెంట్ చార్జీలు తగ్గుతాయా అంటే అది కూడా కాదు. యూనిట్ విద్యుత్ ధర రూ.12 నుండి రూ.15 రూపాయల వరకు ఖర్చు అవుతుంది. ప్రపంచంలోనే అణు విద్యుత్ వాటా 17 శాతం నుండి 10 శాతం తగ్గినట్లు నివేదికలు చూపుతున్నాయి. ప్రపంచ దేశాలు అణు విద్యుత్ కేంద్రాలను నెలకొల్పాలన్న ఆలోచనలను విరమించు కుంటున్నాయి. భారత పాలకులకు మాత్రం ఏమీ పట్టనట్లు వుంది. కేవలం కార్పొరేట్ కంపెనీలకు దేశ భద్రతను అప్పజెప్పే ప్రయత్నం జరుగుతోంది. అందులో భాగంగా అణు కుంపటి ముందుకు వచ్చింది. ఇక్కడ గమనించాల్సిన ప్రధాన అంశం ఏమిటంటే, ఆర్థిక, సాంకేతిక వంటి అన్ని రంగాల్లోనూ బాగా అభివృద్ధి చెందిన అమెరికా, రష్యా, జపాన్ లాంటి దేశాలే అణు విద్యుత్ ప్లాంట్లను తట్టుకోలేక పోయాయి. ఇప్పటికీ వాటి ప్రభావాలను ఎదుర్కొంటున్నాయి. అలాంటిది మన లాంటి దేశం ఏ చిన్నపాటి అణు ప్రమాదాన్నైనా తట్టుకోగలదా? అణు విద్యుత్ ఉత్పత్తిని అనేక దేశాలు క్రమేణా నిలుపుదల చేస్తుండగా%ొ% అణు రియాక్టర్లు అమ్ముడు పోకపోవడంతో, వాటి ఉత్పత్తిదారులైన ముఖ్యంగా అమెరికా బహుళ జాతి సంస్థల లాభాల కోసమే ఉత్తరాంధ్రను డంపింగు యార్డుగా మార్చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు విలువైన ప్రాంతం ఉమ్మడి విశాఖ. ఆర్థిక రాజధానిగా చెప్పుకుంటున్న పాలకులు ఈ ప్రాంత రక్షణలో చిత్తుశుద్ధి చూపించడంలేదు. అణు విద్యుత్ ప్లాంట్‌కు అనుమతులిస్తే గాలి, నీరు, పర్యావరణం తీవ్ర కలుషిత మౌతుంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో దేశభద్రతకు సంబంధించి ఈస్టర్ నేవల్ కమాండ్, ఎన్ఎఒబి, బార్క్, డాక్ యార్డు, వైజాగ్ స్టీల్‌ప్లాంట్, షిప్ యార్డు, విశాఖ, గంగవరం పోర్టులు, ఎన్‌టిపిసి, ఫార్మా పరిశ్రమలు, ఎస్‌ఇజెడ్ వంటి కీలక పరిశ్రమలున్నాయి. అణు ప్రమాదం సంభవిస్తే క్షణాల్లో ఈ ప్రాంతం విధ్వంసం అవుతుంది. అణు ప్రమాద తీవ్రత 80 కిలోమీటర్ల వరకు వుంటుందని పర్యావరణ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. 30 కిలో మీటర్ల పరిధిలో అణు ధార్మిక ప్రభావం వుంటుంది. సాంప్రదాయ మత్స్యకారులు ఇప్పటికే ఫార్మా పరిశ్రమల వల్ల తమ వృత్తి కోల్పోతున్నారు. ప్రాజెక్టు చుట్టూ ఒక కిలోమీటరు పరిధిలో నిషేధిత ప్రాంతంలో ప్రజలు నివశించకూడదు. ప్రాజెక్టు చుట్టూ 5 కిలో మీటర్ల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకూడదు. 16 కిలోమీటర్ల పరిధిలో ప్రమాదం జరిగితే అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్కడ నుండి ప్రజలను తరలించి పురావాసం కల్పించడానికి నిరంతరం తయారై వుండాలి. ప్రమాదం జరిగితే రియాక్టర్లు తయారైన సంస్థల నుండి ఇవ్వకుండా%ొ%రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారాలు చెల్లించాల్సి వుంటుంది. క్యాన్సర్, ఎక్యూట్ రేడియేషన్ సిండ్రోమ్, ఎనీమియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయి. ఇప్పటికే దేశంలో అనేక ప్రమాదాలు జరిగాయి. 1984 భోపాల్‌లో గ్యాస్ లీకైన ప్రమాదంలో వేలాది మంది ప్రజలు దీర్ఘకాలిక వ్యాధులతో అక్కడ బాధపడుతున్నారు. 2020లో విశాఖ ఎల్జీ పాలిమర్స్ విషవాయువు లీకేజీ ప్రమాదం ఎంత విషాదం సృష్టించిందో మనందరికీ విదితమే. 2024 ఆగష్టు 21న అచ్యుతాపురం ఎస్ఇజెడ్ లోని ఎసెన్సియా ఫార్మా ప్రమాదంలో 17 మంది కార్మికులు మరణించగా 39 మంది క్షతగాత్రులయ్యారు. బ్రాండిక్స్ వస్త్ర పరిశ్రమలో విషవాయువుల లీకేజీతో 500 మందికి పైగా క్షతగాత్రులయ్యారు. దీనిని ఎన్‌జిటి సుమోటోగా స్వీకరించి వారికి పరిహారం ఇవ్వాలని చెప్పినా కోర్టుకెళ్లి పరిహారం చెల్లించకుండా ఎగ్గొటింది. ఈ ప్రాంతంలో ఎప్పుడు ఏ పరిశ్రమలో ఏ రియాక్టర్ పేలుతుందో తెలియని ప్రమాదాలు ఇక్కడ పొంచి వున్నాయి. ఈ ప్రమాదాల వల్ల కలిగే నష్టాన్ని పూడ్చుకోవాలంటే వందల సంవత్సరాలు పడుతుందని అనుభవాలు తెలియజేస్తున్నాయి.కేంద్ర విద్యుత్ చట్టం 2020ని అమలు చేయాలి. లేదంటే కేంద్ర గ్రాంట్ నిలుపుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు చేస్తున్నారు. కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలు తమ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా తిరస్కరిస్తున్నాయి. అణు విద్యుత్ ప్లాంట్‌ను అనకాపల్లి తీరంలో పెట్టాలనే వార్త ఆంధ్ర రాష్ట్ర ప్రజలలో ముఖ్యంగా ఉమ్మడి విశాఖ ప్రజల్లో అలజడి రేకెత్తిస్తోంది. ఒక వైపున విద్యుత్ పెంపు కోసం సోలార్, విండ్, గ్రీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్‌లతో పర్యావరణ, కాలుష్య రహిత ప్రత్యామ్నాయ మార్గాలు అనేకం ఉండగా అణు కుంపటి ఎందుకు తీసుకొస్తున్నట్లు? పాలకులు ఎవరి ప్రయోజనాల కోసం వున్నారో చెప్పాలి? ఆంధ్ర రాష్ట్రం విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధి సాధించింది. ప్రజల ప్రయోజనాలు, దేశ భద్రత, ప్రజల ఆరోగ్య-జీవనోపాధిని దృష్టిలో పెట్టుకుని అణు విద్యుత్ ప్లాంట్లకు భూములు కేటాయించవద్దు. అణు విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు భూములు కేటాయించాలన్న ప్రతిపాదనలు విరమించుకోవాలి.

# భారతీయ సమాజం తిరోగమిస్తున్నదా?

భూస్వామ్య, పితృస్వామిక వ్యవస్థకు మూలాధారమైన తిరోగామి హిందుత్వ విధానంపై ఆధారపడిన సమాజంలో నేడు మనమున్నాం. ఆ వ్యవస్థకు గుర్తులుగా ఉన్న అన్నిరకాల రుగ్మతలను, వివక్షలను, అసమానతలను పాలకవర్గాలు తమ రాజకీయ ప్రయోజనాలకు, ఆర్థిక దోపిడీకి వాడుకుంటున్నాయి. ప్రపంచంలో ఎక్కడా లేని కులవ్యవస్థ మన దేశంలోనే ఉన్నది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని, మనిషిలాగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ కొనసాగడం అమానుషం. కులం, మతం, ప్రాంతం, లింగ బేధం లాంటి సామాజిక రుగ్మతలు మన దేశంలో ప్రజల్ని, కార్మిక వర్గాన్ని ఐక్యం కానివ్వకుండా దారికడ్డంగా, ముండ్ల కంచెలా ఉన్నాయి. దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసం పాలక వర్గాలు కార్మికవర్గంలో సున్నితమైన ఈ అంశాలను ముందుకు తెస్తున్నారు. దాంతో కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసి దోపిడీ వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నాయి. సమాజంలో అన్నిరకాల దోపిడీ, అణచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో సీఐటీయూ తన ఆవిర్భావం నుంచి పని చేస్తున్నది. సామాజిక అణచివేత, వివక్ష, దోపిడీలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలతో శ్రామికవర్గ ఐక్యత కోసం కృషి చేస్తున్నది. రాష్ట్రంలో నేటికీ పరిశ్రమల్లో, విద్యాలయాల్లో, పని ప్రదేశాల్లో చాపకింద నీరులా కులవివక్ష కొనసాగుతున్నది. దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ ఉద్యోగులూ వివక్ష, దాడులకు గురవుతూనే ఉన్నారు. సమాజంలో ఉన్న వివక్ష, సహచర ఉద్యోగులు, కార్మికులు పాటిస్తున్న వివక్ష ఈ రెండింటినీ వారు అనుభవించాల్సి వస్తున్నది. ప్రమోషన్లలో రిజర్వేషన్ల అమలులో జరుగుతున్న లోపం వల్ల పదోన్నతులు దక్కడం లేదు. దళిత ఉద్యోగుల ఎడల రిజర్వేషన్ కేటగిరీ అంటూ చిన్నచూపు చూస్తున్నారు. డ్యూటీ చేస్తున్న పని ప్రదేశాలు మధ్యాహ్నం లంచ్ చేసే దగ్గర కూడా వివక్ష కొనసాగుతున్నది. ప్రత్యేకంగా కార్మికుడి సామర్థ్యం, హోదా నుండి కాకుండా వారి కులం ఆధారంగా గౌరవిస్తున్న అమానుష స్థితి ఉంది. 77 సంఎలు స్వాతం త్ర్యానంతరం కూడా పట్టణ ప్రాంతాల్లో దళిత ఉద్యోగ, కార్మికులకు ఇండ్లు అద్దెకు ఇవ్వకపోవడం శోచనీయం. దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, దళితులకు క్షవరం చేయని స్థితి, దసరా పండుగ సందర్భంగా దళితులను జమ్మి ఆకు తెంప నీయకపోవడం, బతుకమ్మ ఆడనీయని ప్రాంతాలు, హొటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి, రచ్చబండపై వీరిని కూర్చోనీయకపోవడం, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే అగ్రవర్ణ విద్యార్థులు తినకపోవడం లాంటి ఘటనలు జరుగుతున్నాయి. కుల వివక్ష, అంటరానితనం, కుల దురహంకార హత్యలు, సాంఘిక బహిష్కరణలు నిత్యకృత్యం. తెలంగాణ రాష్ట్రంలో దళితులపై 128 కులదురంహకార హత్యలు జరిగాయి. భువనగిరిలో అంబోజీ నరేష్‌ను హతమార్చారు. మంథనిలో మధుకర్‌ను కుల దురహంకారంతో అమానుషంగా అంతమొందించారు. నిజామాబాద్ జిల్లా కోటగిరిలో ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌పై దాడి చేసి ఊరేగించి అవమానపర్చారు. తుక్కుగూడ దళిత హెడ్‌మాస్టర్ రాములుపై మతోన్మాదులు రెచ్చిపోయి దాడి చేసి అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థి కాళ్లు మొక్కించారు. ఇలా చెప్పుకుంటూ పోతే మతపరమైన దాడులు, విద్వేషపు అల్లర్లు కోకొల్లలు.

వేల సంవత్సరాల నాటి బూజు పట్టిన మనువాద సిద్ధాంతాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేయాలని తీవ్రంగా ప్రయ త్నిస్తున్నది. దేశ భక్తి ముసుగులో మతం పేరుతో శ్రామిక ప్రజలు, కార్మికుల్లో చిచ్చు పెడుతున్నది. దళితులు, గిరిజనులు, మహిళలపై విచ్చలవిడిగా దాడులు చేస్తున్నది. రాజ్యాంగ స్ఫూర్తిని భగం చేస్తున్నది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ అగ్ర నాయకత్వమే బహిరంగంగా ప్రకటించింది. అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసే సమయంలోనే బీజేపీ మాతృసంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) రాజ్యాంగం, అంబేద్కర్ పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. వారు అత్యంత ప్రామాణికంగా భావించే మనుస్మృతికి భారత రాజ్యాంగంలో స్థానం లేకుండా పోయిందని స్వయంగా గోల్వాల్కర్ తమ 'ఆర్గనైజర్' పత్రికలో పలు వ్యాసాలు రాశారు. మన దేశానికి ప్రస్తుత రాజ్యాంగం పనికిరాదన్నారు. ఇప్పుడు ఆరెస్సెస్ కనుసన్నల్లో పాలన చేస్తున్న బీజేపీ అదును చూసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నది. ఈ ప్రమాదాలను కార్మికవర్గం ప్రతిఘటించాలి! రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి!!

భారత రాజ్యాంగం ఆర్టికల్-14, 16, 19 (1) (సి), 23, 24, 38, 41ల ద్వారా కార్మిక హక్కులకు అత్యంత ప్రాధాన్యత కల్పించింది. కార్మికుల సంక్షేమం, హక్కులు, బాధ్యతలు రాజ్యాంగంలో పొందుపర్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో ప్రభుత్వరంగ సంస్థలను ఆధునిక దేవాలయాలతో పోల్చింది నాయకగణం. కానీ నేడు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి వాటిని సమాధి చేస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరించడం, మూసివేయడం, వాటి ఆస్తులను నేషనల్ మానైటేజేషన్ పైప్‌లైన్ ద్వారా తెగనమ్మడం, ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడం, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం వంటి నిర్ణయాల వల్ల దళిత, గిరిజన, బలహీన, పీడిత వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను నీరుగారుస్తున్నది. పేదలకు రాజ్యాంగం కల్పించిన అన్ని హక్కులను కాలరాస్తున్నది. రిజర్వేషన్లకు పాతరేస్తున్నది. ఆర్టికల్-14కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. చట్టం ముందు అందరూ సమానమేననే భావనలకు తిలోదాకాలిచ్చింది. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చి కార్మిక హక్కులను హరించచూస్తున్నది. యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, సంఘటిత శక్తి, బేరసారాల హక్కులపై దాడి చేస్తూ కార్పొరేట్ల లాభాలకు కార్మికవర్గాన్ని బలి చేస్తున్నది. ఓ వైపు నయా ఉదారవాద ఆర్థిక విధానాలు, మరోవైపు మనువాద మతోన్మాద విధానాలను ఏకకాలంలో అమలు చేస్తూ సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నది.

జాతీయోద్యమ కాలంలోనూ, స్వాతంత్ర్యానంతర కాలంలోనూ భారతదేశంలో కొనసాగుతున్న కుల వివక్ష, అంటరానితనం, అణచివేత, మూఢనమ్మకాలు, స్త్రీల హక్కులు, ఆర్థిక, సామాజిక దోపిడీ, పీడనల నుండి విముక్తి కోసం దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలతో పాటు వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఎందరో మహనీయులు అశేష త్యాగాలు చేశారు. వారు నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పోరాడారు. వారి పోరాటాలు, త్యాగాలు, వారు చేసిన కృషి ఫలితంగానే, నేడు ఆయా తరగతులకు కొన్ని హక్కులు, చట్టాలు, సౌకర్యాలు లభించాయి. ప్రజలను వారి స్ఫూర్తితో ఆర్థిక, సామాజిక రంగాల్లో అనేక విప్లవాత్మక మార్పులు సంభవించాయి. ఆ మహనీయులను స్మరించుకోవడానికి ప్రతి ఏడాది ఏప్రిల్ నెల ఓ ప్రత్యేకత చాటుతున్నది. అంటరానితనం, అణచివేత, దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్తలు, సామాజికవేత్తలు, విప్లవకారులు, దోపిడీ రహిత సమసమాజ స్థాపనను కాంక్షించే కార్మికోద్యమ నేతల వర్థంతులు, జయంతులు వరుసగా ఈ నెలలోనే రావడం విశేషం. అన్నిరకాల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి జీవితాంతం సమసమాజ స్థాపన లక్ష్యానికి కట్టుబడిన కార్మికోద్యమ నేత బిటి రణధివె వర్ధంతి ఏప్రిల్ 6న, ఏప్రిల్ 10 భారత మహిళా కార్మికోద్యమ నేత కాఎం విమలా రణదివె జయంతి, ఏప్రిల్ 11న కుల వ్యవస్థ నిర్మూలనలతో పాటు మహిళా ఉద్ధరణ, హక్కుల కోసం కృషి చేసిన జ్యోతిరావ్ పూలే జయంతి, ఏప్రిల్ 14న రాజ్యాంగ నిర్మాత, అంటరానితనం, బానిసత్వంపై పదునైన ఆయుధాన్ని ఎక్కుపెట్టిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి. ఈ మహనుభావులను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో ఆర్థిక, సామాజిక ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 6 నుంచి 14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాలను నిర్వహించాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. గత మూడేండ్లుగా ఈ ఒరవడి కొనసాగుతోంది. మనువాదానికి వ్యతిరేకంగా, కుల వివక్షను అంతం చేయడం, మతోన్మాద, విచ్ఛిన్నకర శక్తులను ప్రతిఘటించడం, సామాజిక న్యాయం కోసం కార్మికవర్గ ఐక్యతను చాటడం వంటి మౌలిక లక్ష్యాలుగా ఈ సామాజిక సామాజిక న్యాయ వారోత్సవాన్ని నిర్వహించాలని కార్మికులకు నిర్దేశిస్తున్నది. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలపై హింస రెట్టింపు స్థాయిలో పెరిగింది. అనేక కేసుల్లో బాధితులపై హత్యలు, లైంగికదాడుల ఘటనల తీవ్రత ఆందోళన కలిగిస్తున్నది. దేశంలో రోజుకు 86కు పైగా లైంగికదాడులు, లైంగికదాడియత్నం కేసులు వెలుగులోకి వస్తున్నాయి. ప్రతి గంటకు 49 అమానుష ఘటనలు జరుగుతున్నాయి. వీటిల్లో అత్యధికం బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే చోటు చేసుకోవడం గమనార్హం. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించినప్పటికీ దాని అమలును వాయిదా వేసి మోడీ ప్రభుత్వం మహిళలకు ద్రోహం చేసింది. దేశంలో ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలను బీజేపీ ప్రభుత్వం ద్వితీయశ్రేణి పౌరులుగా పరిగణిస్తున్నది. మైనార్టీలు అధికంగా ఉండే ప్రాంతాల్లో ఘర్షణలు పెంచుతున్నది. ముస్లింల ఇండ్ల కూల్చివేతలు ఉత్తరప్రదేశ్‌లో ప్రారంభమై మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీలతో పాటు తెలంగాణ వరకు బుల్డోజర్లను ఉపయోగించింది. ఇటీవల మేడారం ఆదివాసుల జాతరలో మాంసం విక్రయాల్లో హలాల్ వివాదం సంఘ్ పరివార్ శక్తులు ముందుకు తెచ్చింది. మెదక్ జిల్లాలో మత ఘర్షణల్లో స్వయంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు లాఠీ పట్టుకొని స్వైర విహారం చేస్తూ మైనార్టీ హొటల్స్, హాస్పిటల్స్, దుకాణాలను ధ్వంసం చేశారు.

# ధీరోదాత్త వనిత సునీత

ప్రపంచ ప్రజలు అందరూ వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూతలానికి క్షేమంగా తిరిగి రావడాన్ని ఆసక్తితో, అచ్చెరువుతో చూశారు. ఆ సమయంలో గూగుల్ ట్రెండ్స్ ప్రకారం సునీతా విలియమ్స్ పేరుతో ఆన్‌లైన్ శోధన 2 మిలియన్లకు చేరుకుంది. కల్పనా చావ్లా తర్వాత అంతరిక్షంలోకి వెళ్ళిన భారతీయ వారసత్వం కలిగిన రెండవ అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ అనుభవశాలియైన సుప్రసిద్ధ నాసా వ్యోమగామి, మాజీ అమెరికన్ నేవీ కెప్టెన్, అంతర్జాతీయ అంతరిక్ష సంస్థ కమాండర్. ఆమె సెప్టెంబర్ 19, 1965న ఒహాయోలోని యూక్లిడ్‌లో డాక్టర్ దీపక్ పాండ్యా, బోన్నీ పాండ్యా దంపతులకు జన్మించారు. ఆమె తండ్రి దీపక్ పాండ్యా ఒక న్యూరో - అనాటమిస్ట్. ఆయన భారతదేశంలో గుజరాత్ రాష్ట్రంలోని ఝులాసాన్ గ్రామంలో జన్మించాడు. సునీత భర్త మైఖేల్ విలియమ్స్. నీధామ్, మసాచుసెట్స్ ఆమె స్వస్థలం. నీధామ్ హైస్కూల్లో చదువుకుని, 1987లో అమెరికన్ నేవల్ అకాడమీ నుండి ఫిజికల్ సైన్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 1995లో ఫ్లోరిడా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో పిజి పట్టా పొందారు. అంతరిక్ష యానానికి ప్రసిద్ధి చెందిన విలియమ్స్ ఆశావహులైన వర్తమాన, భవిష్యత్ వ్యోమగాములకు ఒక శక్తివంతమైన ఆదర్శమూర్తిగా నిలిచారు. ప్రజలు భావించినట్లు ఆమె అంతరిక్షంలో ఇరుక్కుపోలేదు లేదా చిక్కుకు పోలేదు అని నాసా స్పష్టం చేసింది. ఆ వ్యోమగాములను రక్షించడానికి అంతరిక్ష సంస్థ అన్ని వేళలా లైఫ్‌బోట్స్‌ను సిద్ధంగా ఉంచింది. అయితే వారిని తిరిగి తీసుకురావడానికి ఏజెన్సీ సరైన సమయం కోసం వేచివుంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో తొమ్మిది నెలలు గడిపి నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ క్రూ-9 బృందంతో కలిసి మార్చి 19, బుధవారం తెల్లవారుజామున భూమికి తిరిగి వచ్చారు. ఆమె త్వరలో భారత దేశానికి రానున్నదని ఆమె బంధువు తెలియపరిచారు. సునీతా విలియమ్స్ కెరీర్‌లో మొత్తం 62 గంటల 6 నిమిషాలు అంతరిక్షంలో నడిచిన మొదటి మహిళా వ్యోమగామి. నాసా సంస్థ సర్వకాలిక స్పేస్ వాక్ జాబితాలో ఆమెది నాల్గవ స్థానం. విలియమ్స్ మూడు అంతరిక్ష యాత్రలలో 608 రోజులు అంతరిక్షంలో గడిపారు. జూన్ 1998లో నాసా వ్యోమగామిగా ఎంపికైన సునీతకు ఆగస్టు 1998లో శిక్షణ మొదలైంది. తన మొదటి అభియానం తర్వాత, ఆమె ఆస్ట్రోనాట్ ఆఫీస్ సహాయక అధికారిగా పదవి చేపట్టారు. అటుపై ఆమె ఎక్స్‌పెడిషన్ 32లో ఫ్లైట్ ఇంజినీర్‌గా, ఎక్స్‌పెడిషన్ 33లో అంతర్జాతీయ అంతరిక్ష స్టేషన్ కమాండర్‌గా దీర్ఘకాలిక మిషన్‌కు మద్దతునిచ్చారు. నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ జూన్ 5, 2024న బోయింగ్ స్టార్లైనర్ అంతరిక్ష నౌకలో దాని మొదటి సిబ్బందితో కూడిన విమానాన్ని ప్రయోగించారు. జూన్ 6న అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. మొదట్లో దాదాపు ఒక వారం పాటు ఈ అంతరిక్షయానం కొనసాగుతుందని భావించినప్పటికీ, వారి స్టార్లైనర్ మిషన్ బోయింగ్ స్టార్లైనర్ క్యాప్సూల్లో సమస్యల కారణంగా ఈ అభియానం తొమ్మిది నెలలకు పైగా పొడిగించవలసి వచ్చింది. అందుచేత వారు తిరిగి రావడంలో ఆలస్యం జరిగింది. స్టార్లైనర్ సిబ్బంది లేకుండా తిరిగి రావాలని నాసా సంస్థ నిర్ణయించిన తర్వాత, ఈ ఇద్దరు వ్యోమగాములు ఎక్స్‌పెడిషన్ 71/72 సిబ్బందిగా మారారు. మార్చి 2025లో స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌకలో భూతలానికి క్షేమంగా తిరిగి వచ్చారు.వారి మిషన్ అనుకున్న వ్యవధి కంటే చాలా ఎక్కువగా విస్తరించినప్పటికీ విలియమ్స్, విల్మోర్ తమ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నారు. వారు 900 గంటలకు పైగా పరిశోధన, అభివృద్ధిలో నిమగ్నమై, 150కి పైగా శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించారు. జీవవ్యవస్థలపై సూక్ష్మగురుత్వాకర్షణ ప్రభావాలను అధ్యయనం చేయడం, దీర్ఘకాలిక అంతరిక్ష ప్రయాణానికి కొత్త సాంకేతికతలను పరీక్షించడం వారి ముఖ్యమైన అధ్యయనాలలో కొన్ని. వారి ముఖ్యమైన ప్రయోగాలలో ఒకటి యూరోపియన్ ఎన్హాన్స్డ్ ఎక్స్‌ప్లోరేషన్ ఎక్సైజ్ డివైస్ (ఈ4డి) ని పరీక్షించడం. ఇది సైక్లింగ్, రోయింగ్, రెసిస్టెన్స్ వ్యాయామాలను మిళితం చేస్తుంది.ఇది వ్యోమగాములు అంతరిక్షంలో తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కండరాలు, ఎముకలు దృఢత్వాన్ని కోల్పోవటం గురించిన వారి పరిశోధన భవిష్యత్‌లో అంతరిక్షయానాలకు కీలకం అవుతుంది. వ్యోమగాములు భూమి మీదకు తిరిగి వచ్చాక 'వాస్కులర్, కార్డియో రీకండిషనింగ్' చేయించుకోవలసి ఉంటుంది. వ్యోమగాముల శరీరం మైక్రోగ్రావిటీలో ఉండటానికి అలవాటు పడటం చేత, తల తిరుగుతున్నట్లు, లేవడానికి ఇబ్బందిపడుతున్నట్లు అనిపిస్తుంది' అని నాసాకు చెందిన స్టీవ్ స్టిచ్ మీడియాతో అన్నారు. సాహసనారి కల్పన కల్పన తొలి భారతీయ అమెరికన్ వ్యోమగామి. అంతరిక్షంలోకి వెళ్ళిన తొలి భారతీయ మహిళ. ఆమె తొలిసారిగా 1997లో స్పేస్ షటిల్ కొలంబియాలో మిషన్ స్పెషలిస్ట్ పదవిలో ప్రైమరీ రోబోటిక్ ఆర్మ్ ఆపరేటర్‌గా ప్రయాణించారు. కల్పనా చావ్లా పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాల నుండి ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పొందారు. ఈ కోర్సును ఎంచుకునేటప్పుడు, భారతదేశంలో ఈ కెరీర్ మార్గాన్ని అనుసరించే అమ్మాయిలకు పరిమిత అవకాశాలు ఉన్నందున, ప్రొఫెసర్లు ఆమెను నిరుత్సాహపరిచే ప్రయత్నం చేశారు. అయితే, చావ్లా ఇదే తాను నిర్ణయించుకున్న అంశమని పట్టుబట్టారు. భారతబాలికలకు సైన్స్ విద్య అవకాశాలను అందించడం పట్ల చావ్లాకు ఎంతో మక్కువ ఉండేది. ఆమె వ్యోమగామిగా ఉన్న సమయంలో కల్పన చదువుకున్న బడి పిల్లలకు నాసా సంస్థ సమ్మర్ స్పేస్ ఎక్స్‌పీరియన్స్ కార్యక్రమంలో పాల్గొనమని ఆహ్వానించింది. 1998 నుండి ప్రతి సంవత్సరం, ఆ స్కూల్ ఇద్దరు బాలికలను హ్యూస్టన్‌లోని ఫౌండేషన్ ఫర్ ఇంటర్నేషనల్ స్పేస్ ఎడ్యుకేషన్ యునైటెడ్ స్పేస్ స్కూల్‌కు పంపేది. కల్పన ఆ బాలికలను తన ఇంటికి భారతీయ విందుకు ఆహ్వానించేది. కల్పనా చావ్లా కొలంబియా అంతరిక్ష షటిల్ (1997) నుండి అనేక ప్రయోగాలను నిర్వహించింది. వాటిలో సూక్ష్మగురుత్వాకర్షణలో మొక్కల పునరుత్పత్తిని అధ్యయనం చేసే ప్రాజెక్టులు, అంతరిక్షంలో పదార్థాలు ఎలా ప్రవర్తిస్తాయో అధ్యయనం చేయడం వంటివి ఉన్నాయి. అదనంగా, చావ్లా రోబోటిక్ ఆర్మ్ ఉపయోగించి స్పార్టాన్ 201 అనే ఉపగ్రహాన్ని మోహరించారు. ఇది సూర్యుని బయటి పొర అయిన కరోనాను అధ్యయనం చేయడానికి ఉద్దేశించబడింది. 2003లో, స్పేస్‌షటిల్ కొలంబియా విపత్తులో దురదృష్టవశాత్తు మరణించిన ఏడుగురు సిబ్బందిలో కల్పన ఒకరు. అయితే, చావ్లా వారసత్వం కొనసాగుతోంది. ముఖ్యంగా, ఆమె ప్రతిభ, కృషి భారతదేశంలోనే గాక ప్రపంచ వ్యాప్తంగా యువత అంతరిక్షయానంలో కెరీర్లను పరిగణించేలా ప్రేరణ నిచ్చింది.

జై భీమ్ POWER OF PEOPLE

# సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో రేషన్ షాపును కలెక్టర్ గురువారం సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, ఎక్కడా కూడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఏ ఒక్క దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వలు లేవు అనే ఫిర్యాదులు రాకూడదని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కె.నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మిదేవి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దళిత ఉద్యమ నాయకుడు అదూరు దేవరాజ్ పుట్టినరోజు వేడుకలు

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

దళిత ఉద్యమ నాయకుడు అదూరు దేవరాజ్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని అంటరానిదిగా భావించడం మానుకోవాలని ప్రజా విమోచన చలువాలి సమతావాద రాష్ట్ర ఆర్గనైజర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదూర్ దేవరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని బిదరహళ్లి సమీపంలోని ఆదూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం సమీపంలోని బుద్ధ, బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. పర్యావరణాన్ని చెట్లను నాశనం చేయడంతో తమకు సంబంధం లేదన్నట్లుగా పర్యావరణాన్ని అంటరానివారిగా చూసే మనస్తత్వం ఇటీవలి కాలంలో కొందరికి ఉంది. ఇది అరికట్టాలని, పర్యావరణం బతికితేనే మానవాళి మనుగడ సాగిస్తుందని గ్రహించాలన్నారు. 16 ఏళ్లుగా దళితుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నానని, ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే స్పందిస్తున్నానని తెలిపారు. బుద్ధ, బసవ, బాబాసాహెబ్ అంబేద్కర్,అంటరాని వారికి, శూద్రులకు విద్యాబుద్ధులు నేర్పిన సావిత్రి భాయిపూలే, జ్యోతిబాయి పూలే, కాన్సీరామ్, యోగి నారాయణగురు, షాహూ మహరాజ్, నల్వాడి కృష్ణరాజ వడయార్‌ల ఆశయాలను అనుసరించి అదూరు దేవరాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా సంఘం నాయకులు, కార్యకర్తలు అభిమానులు జరిపారు. పరిసర మంజునాథ్ ఆయనకు మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హెబ్బాల మునిరాజు, బీఎం. బీసీ అధ్యక్షుడు మండూరు మునియప్ప, కార్యదర్శి ఆదూర్ చంద్రశేఖర్, న్యాయవాది చంద్రశేఖర్, హోలేలల్లి పరమేష్, ఆదూర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి హనుమకొండ డాక్టర్ ఏ అప్పయ్య కమలాపూర్ మండలంలో ఉన్నటువంటి కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న వంగపల్లి ఉప కేంద్రాన్ని, మరిపల్లిగూడెం ఉపకేంద్రాన్ని సందర్శించి, బాలింత సేవలు, వయోవృద్ధుల సేవలు, ఉపకేంద్రంలో అందుతున్నటువంటి సేవలను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగినది. ప్రసవానంతరం సంవత్సరం వరకు కూడా తల్లులకు ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. వంగపల్లిలో ఒక్కరు, మర్రిపెల్లి గూడెంలో ఇద్దరు గుండెడు లో ఒకరిని వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు. అలాగే ఏఎన్ఎం, ఆశలకు సంవత్సరం పాటు వీరిని ఫాలో చేసి తగిన సేవలు అందించాలని సూచించారు. వంగపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకొని ఉన్నటువంటి ఉపకేంద్ర భవనాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంట డాక్టర్ ఎస్ నాగరాజు మెడికల్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్లు వెంకటరమణా రెడ్డి, థామస్, అమృత హెల్త్ అసిస్టెంట్లు రాము, బాబు సిస్టర్లు సరోజ, ప్రేమలత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆ తరువాత ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి గుండెడు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం సందర్శించి ఆ కేంద్రంలో అందిస్తున్నటువంటి వైవృద్ధుల సేవలు, దీర్ఘకాలిక వ్యాధితో బాధతో బాధపడుతున్నటువంటి వారి సేవలు, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో అందుతున్నటువంటి సేవలు గురించి తెలుసుకోవడం జరిగినది వీరి వెంట డాక్టర్ సంయుక్త పీడీఎంఓ, సిస్టర్లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గనుల తవ్వకం పర్యావరణానికి నష్టమే!

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీన అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని 2005లో ప్రారంభించింది. యుద్ధాలు, సాయుధ పోరాటాలు ముగిసిన తర్వాత కూడా భూమిలో మిగిలి పోయిన మందు పాతరలు, పేలుడు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. అంతే కాకుండా, వీటిని నిర్మూలించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం, బాధితులకు సహాయం అందించడం కూడా ఈ దినోత్సవం లక్ష్యాలలో ముఖ్యమైనవి. యుద్ధాలు ముగిసిన తరువాత కూడా మందుపాతరలు ఒక పెద్ద సమస్యగా మిగిలిపోతాయి. ఇవి పొలాలు, రహదారులు, నివాస ప్రాంతాలు ఇలా ఎక్కడైనా ఉండవచ్చు. వీటి గురించి తెలియని సామాన్య ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, రైతులు, పేదవారు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. మందు పాతర పేలినప్పుడు ప్రాణనష్టం జరగవచ్చు లేదా శాశ్వత వైకల్యం సంభవించవచ్చు. అంతే కాకుండా, ఇది దేశాల ఆర్థికాభివృద్ధికి కూడా ఆటంకం కలిగిస్తుంది. వ్యవసాయ భూములు నిరుపయోగంగా మారతాయి, రవాణా వ్యవస్థ స్తంభించి పోతుంది, ప్రజలు భయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం ప్రధాన లక్ష్యాలలో...మందు పాతరల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, మందు పాతరల నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రాజెక్టులకు ఆర్థికంగా, ఇతర విధాలుగా మద్దతు అందించడం, మందు పాతరల బాధితులకు అవసరమైన వైద్య సహాయం, మానసిక మద్దతు, పునరావాస సౌకర్యాలు కల్పించడం, మందు పాతరల సమస్య యొక్క తీవ్రతను తెలియ జేయడం, దీని పరిష్కారానికి అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడం. ఈ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి. వీటిలో కొన్ని ముఖ్యమైనవి... మందు పాతరల ప్రమాదాల గురించి అవగాహన కల్పించే ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనకు సంబంధించిన విషయాలపై చర్చాగోష్ఠులు సెమినార్లు ఏర్పాటు చేయడం. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనలో పాల్గొనే వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం. మందు పాతరల బాధితులకు మానసిక మరియు వైద్య సహాయం అందించడం, వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం. మందుపాతరల సమస్యపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి మీడియా ప్రచారం నిర్వహించడం. భారత దేశంలో కూడా సరిహద్దు ప్రాంతాలలో మందు పాతరల సమస్య ఉంది. భారత సైన్యం ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడంలో కీలకమైన పాత్ర పోషిస్తోంది. అయితే, ఈ సమస్య తీవ్రతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. మందు పాతరల గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది ప్రమాదాల బారిన పడుతున్నారు. మరోవైపు, గనుల తవ్వకం కూడా పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలిగిస్తుంది. గనుల నుండి వెలువడే వ్యర్థ పదార్థాలు నేల, నీరు, గాలిని కలుషితం చేస్తాయి. దీనివల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. అంతేకాకుండా, గనుల కోసం అడవులను నరకడం వల్ల వన్య ప్రాణులు వాటి ఆవాసాలను కోల్పోతాయి. జీవవైవిధ్యానికి నష్టం వాటిల్లుతుంది. గనులలో పనిచేసే కార్మికులకు కూడా ఆరోగ్య సమస్యలు మరియు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కాబట్టి, గనుల తవ్వకం విషయంలో పర్యావరణ హిత విధానాలను అనుసరించడం, కార్మికుల భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం. అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం కేవలం ఒక రోజుకు మాత్రమే పరిమితం కాకూడదు. మందు పాతరల సమస్య తీవ్రతను గుర్తించి, దీనిని నిర్మూలించ డానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి. బాధితులకు సహాయం అందించడానికి ముందుకు రావాలి. భవిష్యత్ తరాలకు సురక్షితమైన ప్రపంచాన్ని అందించడమే మనందరి లక్ష్యం.ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి మందుపాతరల గురించి అవగాహన పెంచుకోవడం, ఈ సమస్యపై పోరాడటానికి కలిసి రావడం చాలా అవసరం.



# దొంగను పట్టిస్తే పదివేల నజరానా ప్రకటించిన వర్ధన్నపేట పోలీసులు



**వర్ధన్నపేట: (జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ లో నందనం భారతమ్మ (65) అనే వృద్ధురాలు 300000 లక్షల రూపాయలు విత్ డ్రా చేసుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తి తన వాహనం పై మీ ఇంటివద్ద దింపుతా అంటూ మాయమాటలు చెప్పి స్కూటీ ఎక్కించుకొని ఫిరంగడ్డ వైపు ఆపి దింపి డబ్బులు సంచి తీసుకొని వెళ్లడం తో మహిళా పోలీసులను ఆశ్రయించగా వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు దొంగను పట్టుకోవడానికి ప్రయత్నాలను ముమ్మరం చేసి.సీసీ కెమెరాల ఆధారంగా దొంగ చిత్రాన్ని విడుదల చేసి పట్టించిన వారికి 10,000 వేల(పదివేల) నజరనా ప్రకటించి వారి పేర్లను గోప్యంగా ఉంచబడును అని వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్ తెలిపారు.

# పదవీవిరమణ పొందిన పోలీసులకు సన్మానం

**హనుమకొండ: (జై భీమ్ న్యూస్)**

వరంగల్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారులు ఏ.ఎస్. ఐ లు జనార్ధన్, ప్రేమలతలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీసేవలను నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని పదవీ విరమణ తర్వాత కూడా మీ గౌరవం తగ్గదని, ఆరోగ్యం శ్రద్ద వహించాలని నిత్యం వ్యాయామం కొరకు కొద్ది సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, రామకృష్ణ, సూపరింటెండెంట్ రమాదేవి ఆర్.ఐ సతీష్, పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో పలుచోట్ల వర్షం

**ఉరుములు,మెరుపులతో భారీ వాన**
**పాలమూరు జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి**
**హైదరాబాద్‌లో భారీ వర్షంతో పలు ప్రాంతాలు జలమయం**
**ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల ఇక్కట్లు**
**అధికారులను అప్రమత్తంచేసిన సిఎం రేవంత్**
**నగరంలో తక్షణ చర్యలు చేపట్టాలన్న మంత్రి పొన్నం**

**హైదరాబాద్,ఏప్రిల్3(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలోని పలు జిల్లాలో పిడుగులు, మెరుపులతో అకాల వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపడి ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. అమ్రాబాద్ ఉమ్మడి మండలంలోని పదర కోడోనిపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం పిడుగుపడింది. కండ్లగుంట గ్రామ సమీపంలో వేరుశనగ పంట పొలాల్లో కూలి పనులు చేస్తుండగా పిడుగుపడి సుంకరి సైదమ్మ, వీరమ్మ అనే కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా సుంకరి లక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొని ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులను వరుణుడు పలకరించాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలో వర్షం కురిసింది. దీంతో నగర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. హిమయత్‌నగర్, కోఠి, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, మేడ్చల్, విద్యానగర్, కోఠి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఖైరతాబాద్‌లోని మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. అకాల వర్షంతో హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాష్ట్ర సచివాలయం ముందుభాగం చెరువును తలపిస్తోంది. ఛార్మినార్‌లోని ఓ మినార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. వివిధ చోట్ల రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట వంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. పలుచోట్లు- చెట్లు- కూలిపోయాయి. స్తంభాలు ఒరిగిపోయాయి. ఖైరతాబాద్- పంజాగుట్ట మధ్య వాహనాల రాకపోకు నిలిచిపోయాయి. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు- ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్య, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్ లో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. జీహెచ్ ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎర్రమంజిల్ ప్రాంతంలో చెట్టు- కూలడంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ ఐఆర్టి టీమ్స్ వాటిని క్లియర్ చేసింది. సెక్రటేరియట్, రాజ్ భవన్ రోడ్, మసబ్ ట్యాంక్ పరిసర ప్రాంతాలతో పాటు- నగరంలో ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వెంట వెంటనే నీటిని తొలగించాలని ఆదేశించారు. ప్రధాన రోడ్లపై వరద ప్రభావం వల్ల ట్రాఫిక్ ఏర్పడిందని అరగంటలోపు వాటర్ క్లియర్ చేస్తామని అధికారులు తెలిపారు. డ్రైనేజీ పొంగిపొర్లకుండా రపూశి జెట్టింగ్ మిషన్స్ ద్వారా అరికడుతున్నారు. పోలీస్, జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, విద్యుత్ అధికారులు సమన్వయం చేసుకొని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# మంగళగిరిని అద్భుతంగా అభివృద్ధి చేస్తా

**క్రమంగా వరుసగా అభివృద్ధి కార్యక్రమాలు**
**ఉండవల్లిలో మన ఇల్లు -మన లోకేష్ కార్యక్రమం**
**దంపతులకు తొలిగా శాశ్వత నివాస పట్టా అందచేత**
**అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని లోకేశ్ హామీ**

**గుంటూరు,ఏప్రిల్3(జై భీమ్ న్యూస్):**

యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి మండలం ఉండవల్లిలో సీతామహాలక్ష్మికి మంత్రి నారా లోకేష్ ఇంటి పట్టా అందించారు. గురువారం మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాజమండ్రి గోవిందు, సీతామహాలక్ష్మి దంపతులకు ఉండవల్లిలో తొలి శాశ్వత ఇంటి పట్టాను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుప్పం, హిందూపూర్ లాగా మంగళగిరిని టిడిపి కంచుకోటగా నిర్మిస్తానని అన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వంలో పేదలందరికీ ఉచితంగా ఇంటి పట్టాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న చోటే పట్టాలు ఇవ్వాలని కోరారు.. మొదటి విడతగా మూడు వేల మందికి ఇంటి పట్టాలు ఇస్తున్నామన్నారు. అయితే, తాను మొదటిసారి మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయా.. మొదటి రోజు బాధపడినా మరుసటి రోజు నుంచి ప్రజల మనసులు గెలవాలని పని చెయ్యడం మొదలు పెట్టానని మంత్రి లోకేష్ వెల్లడించారు. 2024లో నన్ను గెలిపించాలని కోరా.. ఎవరూ ఊహించని విధంగా రికార్డు మెజారిటీతో నన్ను గెలిపించారు అని మంత్రి నారా లోకేష్ తెలిపారు. స్వచ్ఛ మంగళగిరి పేరుతో దేశంలో ఈ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తయారు చేయాలని పని చేస్తున్నాను.. మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంగళగిరిలో అత్యంత ఆధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తాం.. ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారంతో అభివృద్ధి పనులు చేపడతానని అన్నారు. మంగళగిరి చేనేతలు, స్వర్ణకారుల కోసం ప్రత్యేక నిర్మాణాలు చేపడతామని నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో జేసీబీ పాలన పోయి పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10నెలల్లో మంగళగిరిలో తొలి పట్టాకు శ్రీకారం చుట్టామన్నారు. లోకేష్ గెలిస్తే మంగళగిరిలో ఉన్న ఇళ్లు పీకేస్తారంటూ చేసిన అసత్య ప్రచారం నోర్లు 10 నెలల్లో మూయించామని తెలిపారు. మూడు దశల్లో అన్ని సమస్యలు పరిష్కారం చేసి తీరుతామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తొలిదశలో 3 వేల మందికి మంగళగిరిలోనే ఇళ్ల పట్టాలు, బట్టలు పెట్టి మరీ అందిస్తున్నామన్నారు. అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందచేశామని అన్నారు. స్వచ్ఛ మంగళగిరి పేరిట స్వచ్ఛతలో మంగళగిరి దేశంలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. ఇటీ-వల మంత్రివర్గంలో ఆమోదం పొందిన 100 పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో 50కి పైగా పథకాలు మంగళగిరిలో అమలయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. అన్ని రంగాల్లో మంగళగిరిని నెంబర్ 1 స్థానంలో నిలబెట్టేందుకు స్థానిక ఎమ్మెల్యేగా కృషి చేస్తున్నానని తెలిపారు. రెడ్ బుక్ కోసం పోలీసులు పనిచేస్తే తప్పేముందని మంత్రి ప్రశ్నించారు. చట్టవిరుద్ధంగా పని చేసిన వారిని రెడ్ బుక్‌లో చేర్చుతామని నాడు చెప్పా.. ఇప్పుడు పోలీసులు చట్ట ప్రకారం పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి తిరిగి అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. రెడ్ బుక్ దెబ్బకి ఒకరికి గుండెపోటు వస్తే మరొకరు చెయ్యి విరకొట్టుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కుట్రల పట్ల ప్రభుత్వంతో ప్రజలూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కుల, మత ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టడంలో వైసీపీ నేతలు ఆరితేరారని మండిపడ్డారు. అందుకే ఫాస్టర్ ప్రవీణ్ మరణం దర్యాప్తుపై ఆయన కుటుంబసభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నా, వైసీపీ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కుట్రలకు ఆ పార్టీ వెనుకాడదన్నారు. సొంత తల్లి, చెల్లికి సమాధానం చెప్పుకోలేని జగన్ ఇక ప్రజలకు ఏం చెప్తారని ప్రశ్నించారు. విజనరీ, పిజనరీకి తేడా ప్రజలు గమనిస్తున్నారన్నారు. విజనరీ భవిష్యత్తు తరాలు గురించి ఆలోచించి ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందిస్తారన్నారు. నాడు కంప్యూటర్‌లు అన్నం పెడతాయా అని విమర్శించిన వాళ్ళు ఉన్నారని అన్నారు. 90వ దశకంలో చంద్రబాబు ఏం చేశారో ఇప్పుడు చాలా మంది సమీక్షిస్తున్నారన్నారు. పీజనరీ చూపు ఎప్పుడు జైలు వైపు, విధ్వంసం వైపే ఉంటు-ంది కాబట్టి పీ4 ఫలాలు తెలియవంటూ మంత్రి లోకేష్ వ్యాఖ్యలు చేశారు. కాగా.. మంగళగిరిలో దశాబ్ధాల సమస్యకు 10 నెలల్లో పరిష్కారం చూపారు మంత్రి లోకేష్. మొదటి విడతలో ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న 3 వేలమందికి శాశ్వత పట్టాలు అందజేయనున్నారు. స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందచేసేలా లోకేష్ ప్రణాళికలు రూపొందించారు. 12వ తేదీ వరకు నియోజకవర్గంలో మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమాన్ని మంత్రి లోకేష్ స్వయంగా చేపట్టనున్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ గీతం ఆవిష్కరించిన కెసిఆర్

**గజ్వేల్,ఏప్రిల్3(జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత కేసీఆర్ ఆవిష్కరించారు. రచయిత, గాయకుడు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రచించి గానం చేసిన బండెనక బండి కట్టి - గులాబీల జెండ పట్టి బీఆర్ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత కేసీఆర్ గురువారం ఎర్రవెల్లి నివాసంలో ఆవిష్కరించారు. నాటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ ప్రస్థానాన్ని పేర్కొంటూ రజతోత్సవం సందర్భంగా పాటలు, కళారూపాల్ని రూపొందించాలని ఈ సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ రసమయికి సూచించారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్‌తో పాటు- ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌తో నాగబాబు భేటీ

**అన్నకు శుభాకాంక్షలు తెలిపిన తమ్ముడు**



**అమరావతి,ఏప్రిల్3(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను గురువారం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలో వీరిద్దరూ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అయితే, ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత నాగబాబుకు డిప్యూటీ సీఎం పవన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, ఇటీవల ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన కొణిదెల నాగబాబు.. ఏప్రిల్ 2వ తేదీ నాడు ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం నాడు మధ్యాహ్నం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబుకు మెగాస్టార్ చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ విధాన పరిషత్ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన తమ్ముడు నాగబాబుకి అన్నయ్య, వదిన ఆత్మీయ అభినందనలు, ఆశీస్సులు తెలియజేస్తున్నామని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

## బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

**డిల్లీ బిసి గర్జాన సభపై పిసిసి చీఫ్**

**హైదరాబాద్,ఏప్రిల్3(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించ లేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని సెంట్రల్ వర్సిటీ భూములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. ఐఈ÷ఖ భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన భూ అక్రమాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపించగలమని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా తీసుకువచ్చామని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ అడ్డుపడుతున్నాయని మహేష్ గౌడ్ విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటు-న్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ రెండు పార్టీలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ భూముల నుంచే మై హోమ్‌కు వంద అడుగుల రోడ్డు అనుమతి ఎలా ఇచ్చారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే ఎలా జరిగిందో తమకు అనుమానం ఉందని, దానిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు.



## థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటన

**బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,ఏప్రిల్3(జై భీమ్ న్యూస్):**

ప్రధాని మోడీ బ్యాంకాక్ చేరుకున్నారు. అక్కడ ఘనస్వాగతం లభించింది. రెండు దేశాల పర్యటన కోసం గురువారం బయల్దేరి వెళ్లారు. గురువారం నుంచి థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ ఎయిర్‌పోర్టులో దిగగానే మోడీకి ఘనస్వాగతం లభించింది. థాయ్‌లాండ్ అధికారులతో పాటు భారతీయులు భారీ స్వాగతం పలికారు. తొలుత రెండు రోజుల పాటు థాయ్‌లాండ్‌లో మోడీ పర్యటించనున్నారు. థాయ్‌లాండ్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో మోడీ పాల్గొనన్నారు. పర్యటనలో భాగంగా థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో కూడా భేటీ అయి ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ఇక సాయంత్రం బిమ్‌స్టెక్ సదస్సులో మోడీ పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తో పాటు- థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. ఇక ఈ సదస్సులో సాంకేతిక, ఆర్థిక సహకారంపై చర్చించనున్నారు.



# వాహనదారులకు షాక్..

## ఈ కారు ధర రూ.62 వేలు పెంపు..

మారుతి సుజుకి 3 నెలల్లో మూడోసారి ధరలను పెంచింది. మార్చి 17న, కంపెనీ ఏప్రిల్ 2025 నుండి 4% వరకు పెరుగుదలను ప్రకటించింది. అంతకుముందు జనవరిలో 4% పెరుగుదల ఉంది. దీనిని డిసెంబర్‌లో ప్రకటించారు. పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులు, నిర్వహణ ఖర్చులు, నియంత్రణ మార్పులు, ఫీచర్ చేర్పుల కారణంగా భారతదేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి బుధవారం ఏప్రిల్ 8 నుండి అన్ని మోడళ్లలో ధరల పెంపును ప్రకటించింది. ధరలను సమతుల్యంగా ఉంచడానికి, వినియోగదారులపై భారాన్ని పరిమితం చేయడానికి కంపెనీ కృషి చేస్తున్నప్పటికీ, పెరిగిన ఖర్చులో కొంత భారం ఖచ్చితంగా వినియోగదారులపై పడుతుందని కూడా పేర్కొంది. మారుతి సుజుకి 3 నెలల్లో మూడోసారి ధరలను పెంచింది. మార్చి 17న, కంపెనీ ఏప్రిల్ 2025 నుండి 4% వరకు పెరుగుదలను ప్రకటించింది. అంతకుముందు జనవరిలో 4% పెరుగుదల ఉంది. దీనిని డిసెంబర్‌లో ప్రకటించారు. ఇది కాకుండా ఫిబ్రవరిలో కంపెనీ మళ్లీ ధరలను పెంచింది. దీనిలో ఎంపిక చేసిన మోడళ్ల ధరలను రూ.1,500 నుండి రూ.32,500కి పెంచారు. ఏప్రిల్‌లో ధరల పెరుగుదల మారుతి సుజుకి గ్రాండ్ విటారాపై అతిపెద్ద ప్రభావాన్ని చూపుతుంది. దీని ధర రూ. 62,000 వరకు పెరుగుతుంది. మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో





భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన కారుగా నిలిచింది. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 1,98,451 యూనిట్ల కారు అమ్ముడైంది. ఇది మాత్రమే కాదు, మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్ వరుసగా 4 సంవత్సరాలు భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన కారుగా నిలిచింది. భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన కారుగా తన ప్రస్థానం కొనసాగిస్తూ, వ్యాగన్‌ఆర్ నమ్మకమైన, విశాలమైన, ఫీచర్లతో నిండిన, ఇంధన-సమర్థవంతమైన హ్యాచ్‌బ్యాక్‌గా ప్రసిద్ధి చెందింది. అందుకే దేశంలోని లక్షలాది మంది ప్రజల మొదటి ఎంపిక ఇది. ఈ విజయంపై మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ అండ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ మాట్లాడుతూ.. వ్యాగన్‌ఆర్ సాధించిన ఈ విజయం కస్టమర్లు దీనిని ఎక్కువగా విశ్వసిస్తున్నారని, 25 సంవత్సరాలుగా ఈ ధర వద్ద ఇది అద్భుతమైన కారుగా ఉందని అన్నారు.

## విదేశాల్లో లిథియం బ్లాక్‌లపై కోల్ ఇండియా దృష్టి



దేశంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి కంపెనీ కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) విదేశాల్లోని లిథియం గనులపై దృష్టి పెట్టింది. విద్యుత్ రంగ వాహనాలు, సోలార్, విండ్ పవర్‌లో లిథియం బ్యాటరీలకు డిమాండ్ పెరుగుతోన్న నేపథ్యంలో ఈ రంగంలోని అవకాశాలను అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ రంగ సంస్థ భావిస్తోందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అర్జెంటీనా, ఆస్ట్రేలియాలో లిథియం బ్లాక్‌లను కొనుగోలు చేసేందుకు చర్చలు జరుపుతోన్నామని కోల్ ఇండియా ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) పిఎం ప్రసాద్ తెలిపారు. దీంతో క్లీన్ ఎనర్జీ టెక్నాలజీలకు మద్దతివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ ఏడాది బొగ్గు కొరత ఉండదన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 875 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 11వ ఆసియన్ మైనింగ్ కాంగ్రెస్, ఇంటర్నేషనల్ మైనింగ్ ఎగ్జిబిషన్ కర్టెన్‌రైజర్ సందర్భంగా ప్రసాద్ మీడియాతో మాట్లాడారు. కోల్ ఇండియా కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్‌కు సహాయంగా టన్ను బొగ్గు ధరను రూ.10 పెంచడానికి ఆమోదించామన్నారు. పెంచిన ధరలు ఏప్రిల్ 16 నుంచి అమల్లోకి వస్తాయన్నారు. ఆస్ట్రేలియాలో లిథియం బ్లాక్‌ను కొనుగోలు చేసేందుకు చురుగ్గా చర్చలు జరుగుతున్నాయన్నారు. అదే విధంగా అర్జెంటినాలోని లిథియం బ్లాక్‌ల స్వాధీనానికి తమ బృందాలు అనేకసార్లు సందర్శించాయన్నారు. ఇరు దేశాల ప్రభుత్వం మధ్య చర్చలు జరుగుతున్నాయన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు, విండ్ టర్బైన్‌ల కోసం బ్యాటరీల ఉత్పత్తిలో లిథియంను కీలక ఖనిజంగా వాడుతోన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బొగ్గు సరఫరాపై ఆందోళనలపై ప్రసాద్ స్పందిస్తూ.. ఈ ఏడాది విద్యుత్ ఉత్పత్తి యూనిట్లకు బొగ్గు కొరత ఉండదని హామీ ఇచ్చారు. ప్రస్తుతం పిట్‌హెడ్‌ల వద్ద భారత బొగ్గు నిల్వలు 106 మిలియన్ టన్నులుగా ఉన్నాయన్నారు. గతేడాది లాగా కొరత ఉండదని స్పష్టం చేశారు. మొత్తం భారత బొగ్గు ఉత్పత్తిలో కోల్ ఇండియా 80 శాతం వాటాను కలిగి ఉంది.

## రూ.61 వేలకే దిగిరానున్న బంగారం ధర!



ప్రస్తుతం బంగారం ధరలు అధికంగా ఉన్నాయి. నిపుణులు మాత్రం 2029 నాటికి 36% వరకు ధరలు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ తగ్గుదలకు ప్రధాన కారణాలు బంగారం సరఫరా పెరుగుదల, డిమాండ్ తగ్గుదల, కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లలో తగ్గుదల. ఈ అంచనాల ప్రకారం, భవిష్యత్తులో బంగారం ధరలు తగ్గి, సాధారణ ప్రజలకు మరింత సరసమైనదిగా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశాన్ని అంటాయి. ఈ ధరలు చూసి.. బంగారం కొనాలంటేనే జనాలు భయపడే పరిస్థితి ఉంది. ఈ ధరల పెరుగుల బంగారంపై పెట్టుబడి పెట్టేవారికి ప్రయోజనకరంగా ఉన్నా.. సాధారణ కొనుగోలుదారులకు కష్టంగా మారింది. అయితే, ఈ బూమ్ ఎక్కువ కాలం ఉండదని, రాబోయే సంవత్సరాల్లో బంగారం ధరలు భారీగా తగ్గుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కొంతమంది విశ్లేషకులు బంగారం ధరలు 36 శాతం వరకు తగ్గవచ్చని, అంటే ఔన్సుకు 2 వేల డాలర్లు వరకు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే పెట్టుబడిదారులకు పెద్ద దెబ్బ అవుతుంది, కానీ సాధారణ కొనుగోలుదారులకు ఉపశమనం లభించవచ్చు. నిపుణుల అంచనా ప్రకారం రాబోయే కాలంలో బంగారం ధర తగ్గితే భారత మార్కెట్లో 10 గ్రాములకు రూ.61,000 చొప్పున బంగారాన్ని కొనుగోలు చేయవచ్చు. 2029 నాటికి బంగారం ధర ఔన్సుకు 1,820 డాలర్లకు తగ్గుతుందని మార్నింగ్‌స్టార్ విశ్లేషకుడు జాన్ మిల్స్ గతంలో అంచనా వేశారు. కానీ ఇప్పుడు దానిని ఔన్సుకు 2,000 డాలర్లకు సవరించారు. అదే సమయంలో, 2025, 2027 మధ్య బంగారం సగటు ధర ఔన్సుకు 3,170 డాలర్లుగా అంచనా వేశారు. మిల్స్ అంచనా నిజమైతే, బంగారం ధరలు ప్రస్తుత రికార్డు స్థాయి నుంచి 36 శాతం తగ్గవచ్చు. బంగారం ధరలు తగ్గడానికి మూడు ప్రధాన కారణాలు ఉంటాయని మిల్స్ అంటున్నారు. అందులో మొదటిది బంగారం సరఫరాలో పెరుగుదల. బంగారం ధరలు పెరగడం వల్ల మైనింగ్ కంపెనీలు ఉత్పత్తిని పెంచాయి. మార్కెట్లో బంగారం సరఫరా పెరిగినప్పుడు, దాని ధరలపై ఒత్తిడి పెరుగుతుంది. దీనితో పాటు, రీసైకిల్ చేయబడిన బంగారం పరిమాణం కూడా పెరుగుతుందని భావిస్తున్నారు, ఇది మార్కెట్లో అదనపు సరఫరాను పెంచుతుంది. ఇవి ధరలు తగ్గడానికి కారణం కావచ్చు. అలాగే డిమాండ్ తగ్గవచ్చు. ఈ సంవత్సరం, పెట్టుబడిదారులు, కేంద్ర బ్యాంకులు బంగారాన్ని సురక్షితమైన ఆస్తిగా భావించి భారీగా కొనుగోలు చేశాయి, అయితే ఈ ధోరణి ఎక్కువ కాలం కొనసాగదని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, బంగారం కోసం ఈ విపరీతమైన డిమాండ్ తగ్గే అవకాశం ఉందని కొన్ని సూచనలు ఉన్నాయి.

## ఆ నైపుణ్యాలు ఉంటే కోరినంత జీతం.. క్యూ కడుతున్న టాప్ కంపెనీలు



సాధారణంగా కొన్ని ఉద్యోగాలకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. వాటిలో ఉన్నతంగా ఎదగటానికి అవకాశం కలుగుతుంది. అలాంటి వారిలో 2025లో ఏఐ నిపుణులు, రిస్క్ విశ్లేషకులు, అభివృద్ధి వ్యూహకర్తలు, నియంత్రణ సమ్మతి నిపుణులు, పబ్లిక్ స్పీకర్లు ఉన్నారు. వీరందరూ మిగిలిన వారితో పోల్చితే అత్యధిక వేతనాలు పొందుతున్నారు. అయితే వీరి విధి నిర్వహణలో పోటీతత్వం ఎక్కువగా ఉంటుంది. ఏఐ అక్షరాస్యత, వాటాదారుల నిర్వహణ, ప్రాసెస్ అప్లికేషన్, గో టు మార్కెట్ తదితర వాటిని సమర్థంగా నిర్వమించాలి. ఈ నైపుణ్యాలను పెంచుకుంటే ఉద్యోగంలో ఉన్నత స్థాయిలో ఉండడంతో పాటు అత్యధిక వేతనం పొందవచ్చు. సాధారణంగా కంపెనీల యజమానులు తమ ఉద్యోగుల నుంచి కొన్ని నైపుణ్యాలను కోరుకుంటారని ఇటీవల ఓ నివేదిక వెల్లడించింది. అవి ఉంటే అత్యధిక వేతనం ఇవ్వడానికి సిద్ధపడతారు. వాటిలో ఏఐ నైపుణ్యాలు, సంఘర్షణ పరిష్కారం, అనుకూలత, వర్క్ ఫ్లో ఆప్టిమైజేషన్, వినూత్న ఆలోచన, పబ్లిక్ స్పీకింగ్ ఉంటాయి. వీటితో పాటు కస్టమర్ ఎంగేజ్ మెంట్, స్టాక్ హోల్డర్ నిర్వహణ, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్‌ఎల్‌ఎంలు), వనరుల నిర్వహణ, జీటీఎం స్ట్రాటజీ తదితర వాటిని కోరుకుంటున్నారు. ప్రపంచంలో ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. అన్ని రకాల సమస్యలకు చిటికెలో పరిష్కారం చూపుతోంది. ఈ నేపథ్యంలో ఈ టెక్నాలజీని తమ పనికి అనుసంధానించగల నిపుణులకు డిమాండ్ ఎక్కువవుతోంది. సాధారణ అర్హతలతో పాటు ఏఐ నైపుణ్యం ఉన్న వారికి కంపెనీలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఇలాంటి వారికి పనిలో తక్కువ అనుభవం ఉన్నప్పటికీ 47 శాతం అధిక జీతాలు ఇస్తున్నారని ఇటీవల ఒక నివేదిక వెల్లడించింది.వ్యాపారాలు కొత్త ఉత్పత్తులతో వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ సమయంలో పలు రకాల ఆవిష్కరణలు అవసరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో బాధ్యతాయుతంగా ఆవిష్కరణలు చేయగల, దీర్ఘకాలిక విజయాన్ని అందించగల నిపుణుల కోసం కంపెనీలు ఎదురు చూస్తున్నాయి. కేవలం సాంకేతిక సామర్థ్యమే కాకుండా సాఫ్ట్ స్కిల్స్ కలిగిన ఉద్యోగులకు ఎంతో డిమాండ్ ఉంది. సమర్థంగా చర్చలు జరపడం, విభేదాలను పరిష్కరించడం, వాటాదారులను నిర్వహించడం, ఆలోచనలను స్పష్టంగా కమ్యూనికేట్ చేయడం తదితర నైపుణ్యాలు ఉన్న ఉద్యోగులకు కంపెనీలు కోరుకుంటున్నాయి.

## ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్‌గా పూనమ్ గుప్తా..



ప్రతిష్టాత్మక పరిశోధనా సంస్థ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ పూనమ్ గుప్తాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ గవర్నర్‌గా మూడేళ్ల పాటు నియమించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జనవరిలో మైఖేల్ దేబబ్రత పాత్ర రాజీనామా చేసిన తర్వాత ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ పదవి ఖాళీగా ఉంది. ఆర్‌బిఐలో డిప్యూటీ గవర్నర్‌గా గుప్తా నియామకాన్ని ఆయన బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి మూడు సంవత్సరాల పాటు కేబినెట్ నియామకాల కమిటీ (ఎసిసి) ఆమోదించిందని వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం, గుప్తా చీజూాజు= డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు. ఆమె ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యురాలు మరియు 16వ ఆర్థిక సంఘం సలహా మండలి కన్వీనర్ కూడా. దాదాపు రెండు దశాబ్దాల పాటు వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంకులో సీనియర్ పదవులలో పనిచేసిన తర్వాత ఆమె 2021లో చీజూాజు=లో చేరారు. గుప్తా ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్‌లో బోధించారు. ఢిల్లీలోని ×ూ× (ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్)లో విజిటింగ్ ఫ్యాకల్టీగా కూడా పనిచేశారు. ఆమె నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీలో =దీ× చైర్ ప్రొఫెసర్‌గా, ×జ=×జు= లో ప్రొఫెసర్‌గా కూడా ఉన్నారు. గుప్తా అమెరికాలోని మేరీల్యాండ్ విశ్వవిద్యాలయం నుండి ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ, పిహెచ్‌డీ, ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీని పొందారు. 1998లో అంతర్జాతీయ ఆర్థిక శాస్త్రంపై పిహెచ్‌డి చేసినందుకు ఆమె ఎగ్జిమ్ బ్యాంక్ బహుమతిని పొందారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) షెడ్యూల్ ప్రకారం.. ఆర్‌బిఐ మొదటి ఎంపిసి సమావేశం ఏప్రిల్ 7- 9 మధ్య జరగనుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ద్రవ్య విధాన సమావేశం పూర్తి షెడ్యూల్‌ను ఏర్పాటు చేసింది. ఆర్‌బిఐ షెడ్యూల్ ప్రకారం.. ఆర్‌బిఐ మొదటి ఎంపిసి సమావేశం ఏప్రిల్ 7-9 మధ్య జరిగే అవకాశం ఉంది.

## ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్.. నష్టాల్లో స్టాక్ మార్కెట్లు


దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం నష్టాల్లో కొనసాగుతున్నాయి. భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై ట్రంప్ సుంకాలు ప్రకటించారు. భారత్‌పై 26 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రకటనతో స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. మార్కెట్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 500 పాయింట్లు నష్టంతో.. నిఫ్టీ 23,200 కింద ట్రేడింగ్ మొదలుపెట్టింది. ప్రస్తుతం ఆ నష్టాల నుంచి కొంత బయటపడినా.. ఇంకా ఒత్తిడిని ఎదుర్కొంటూనే ఉన్నాయి. సెన్సెక్స్ 204 పాయింట్లు నష్టంతో 76,412.87 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 852.85 పాయింట్ల నష్టంతో 23,280.85 వద్ద కొనసాగుతున్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఎంఅండ్‌ఎం, జొమాటో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, మారుతీ సుజుకీ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు మాత్రమే లాభాల్లో కదలాడుతున్నాయి.



# పాక్ స్పిన్నర్‌ని గ్రౌండ్‌లోనే నిలదీసిన గిల్ లేడీ ఫ్యాన్



న్యూజిలాండ్‌లో పాకిస్తాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్‌ను ఓ భారతీయ మహిళా అభిమాని ప్రశ్నించడంతో వీడియో వైరల్ అయింది. శుబ్‌మన్ గిల్‌పై గతంలో చేసిన వికెట్ సెలబ్రేషన్ గురించి ఆమె క్వశ్చన్ చేయగా, అబ్రార్ అసహనంగా నవ్వుతూ తప్పించుకున్నాడు. పాకిస్తాన్ వరుసగా మరో ఓటమిని మూటగట్టుకోగా, ఈ సంఘటన సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. భారత అభిమానులు దీన్ని ట్రోల్ చేస్తూ మీమ్స్ క్రియేట్ చేస్తుండగా, పాక్ అభిమానుల్లో మిశ్రమ స్పందన వ్యక్తమైంది. ఏప్రిల్ 2న న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో పాకిస్తాన్ మరో ఘోర ఓటమిని చవిచూసింది. మహమ్మద్ రిజ్వాన్ నేతృత్వంలోని జట్టు 84 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో న్యూజిలాండ్ మరో విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ జట్టు 292 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో పాకిస్తాన్ 208 పరుగులకే ఆలౌట్ అయ్యింది. అభిమానులు వేల సంఖ్యలో ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు స్టేడియానికి తరలివచ్చారు. అయితే, మ్యాచ్ కంటే ఎక్కువగా అబ్రార్ అహ్మద్‌పై జరిగిన సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లో భారత్ జం పాకిస్తాన్ పోరులో అబ్రార్ అహ్మద్ తన వికెట్ సెలబ్రేషన్ కారణంగా వివాదాస్పదంగా మారాడు. ఈ విషయం అప్పట్లో పెద్ద చర్చనీయాంశం అయ్యింది. తాజాగా ఒక మహిళ అభిమాని న్యూజిలాండ్‌లో అబ్రార్ అహ్మద్‌ను ప్రత్యక్షంగా ప్రశ్నించడంతో ఆయన ఇబ్బందికర స్థితిలో పడ్డాడు. మహిళ అతడిని చూస్తూ, "శుబ్‌మాన్ గిల్ కో క్యా ఇషారే కర్ రా థా?" (శుబ్‌మాన్ గిల్‌కు మీరు ఏమని వార్నింగ్ ఇచ్చారు?) అని అడిగింది. ఈ ప్రశ్న విన్న అబ్రార్ అసహనంగా నవ్వుతూ అక్కడి నుంచి తప్పించుకున్న వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. అబ్రార్ అహ్మద్ ప్రస్తుతం వన్డే జట్టులో లేను, కానీ ు20× ఫార్మాట్‌లో మంచి ప్రదర్శన కనబరిచాడు. న్యూజిలాండ్‌తో జరిగిన ు20× సిరీస్‌లో ఐదు వికెట్లు తీసి మంచి రికార్డ్ నెలకొల్పాడు. వన్డేల్లో మాత్రం అతనికి ఇప్పటివరకు పెద్దగా అవకాశాలు లభించలేదు. ప్రస్తుతం పాకిస్తాన్ తన మూడో వన్డేను ఏప్రిల్ 5న న్యూజిలాండ్‌తో ఆడనుంది. అయితే, ఈ మ్యాచ్ డెడ్ రబ్బర్ మ్యాచ్ మాత్రమే, ఎందుకంటే న్యూజిలాండ్ ఇప్పటికే సిరీస్‌ను గెలుచుకుంది. యితే, అబ్రార్ అహ్మద్‌పై జరిగిన ఈ సంఘటన అభిమానుల్లో మంచి చర్చకు దారితీసింది. మరి ఆయన తిరిగి వన్డే జట్టులోకి రావటానికి ఎంతకాలం పట్టదో చూడాలి! అబ్రార్ అహ్మద్‌కు సంబంధించిన ఈ ఘటనపై పాకిస్తాన్ క్రికెట్ అభిమానులలో మిశ్రమ స్పందనలు వ్యక్తమయ్యాయి. కొంత మంది అభిమానులు అబ్రార్‌ను మద్దతుగా నిలవగా, మరికొందరు అతని అనవసరమైన సెలబ్రేషన్ వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. అయితే, అబ్రార్ ఇప్పటి వరకు ఈ ఘటనపై స్పందించలేదు. మరోవైపు, భారత క్రికెట్ అభిమానులు ఈ వీడియోను తెగ షేర్ చేస్తూ సరదా మీమ్స్ క్రియేట్ చేస్తున్నారు. దీనితో ఇండియా-పాకిస్తాన్ క్రికెట్ రైవల్రీ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.



## విశాఖలో వన్డే సమరం

ఈ ఏడాది సొంత గడ్డపై టీమిండియా ఆడే సిరీస్‌ల షెడ్యూల్‌ను భారత క్రికెట్ బోర్డు బుధవారం విడుదల చేసింది. స్వదేశంలో వెస్టిండీస్, సౌతాఫ్రికాలతో భారత్ సిరీస్‌లు ఆడనుంది. విండీస్‌తో రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా తలపడుతుంది. తొలి టెస్టు అక్టోబర్ రెండు నుంచి ఆరు వరకు అహ్మదాబాద్ వేదికగా జరుగుతుంది. రెండో టెస్టుకు కోల్‌కతా ఆతిథ్యం ఇస్తోంది. ఈ టెస్టు అక్టోబర్ 10 నుంచి 14 వరకు ఈడెన్ గార్డెన్ వేదికగా నిర్వహిస్తారు. ఈ సిరీస్ ముగిసిన తర్వాత సౌతాఫ్రికా జట్టు భారత్‌లో పర్యటిస్తోంది. ఈ క్రమంలో సౌతాఫ్రికా రెండు టెస్టులు, మరో మూడు వన్డేలు, ఐదు టి20 మ్యాచుల్లో భారత్‌ను ఎదుర్కొంటోంది. తొలి టెస్టు నవంబర్ 14 నుంచి ఢిల్లీలో జరుగుతుంది. రెండో టెస్టు మ్యాచ్‌కు గౌహతి ఆతిథ్యం ఇస్తోంది. ఈ మ్యాచ్ నవంబర్ 22 నుంచి 26 వరకు జరగనుంది. ఇక ఇరు జట్ల మధ్య తొలి వన్డే నవంబర్ 30న రాంచీలో జరుగుతుంది. రెండో వన్డే డిసెంబర్ 3న రాయ్‌పూర్ వేదికగా నిర్వహిస్తారు. మూడో వన్డేకు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ నగరం వేదికగా నిలువనుంది. డిసెంబర్ ఆరున ఈ పోరు జరుగుతుంది. ఇక సౌతాఫ్రికాతో తొలి టి20 మ్యాచ్ డిసెంబర్ 9న కటక్‌లో జరుగనుంది. రెండో టి20 డిసెంబర్ 11న చండీగఢ్‌లో, మూడో టి20 డిసెంబర్ 14న ధర్మశాలలో, నాలుగో టి20 డిసెంబర్ 17న లక్నోలో జరుగుతుంది. ఇక చివరి, ఐదో టి20 మ్యాచ్‌కు అహ్మదాబాద్ ఆతిథ్యం ఇవ్వనుండి. డిసెంబర్ 19న ఈ పోరు జరుగనుంది. ఇక ఐపిఎల్ ముగిసిన వెంటనే టీమిండియా వరుస సిరీస్‌లు ఆడనుంది. ఇంగ్లండ్‌లో పర్యటించే భారత జట్టు ఐదు టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో భారత్ తలపడనుంది.

## సన్‌రైజర్స్‌కు పరీక్ష

ఐపిఎల్‌లో భాగంగా గురువారం జరిగే కీలక మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది. రెండు జట్లకు ఈ మ్యాచ్ కీలకంగా మారింది. తొలి మ్యాచ్‌లో గెలిచిన హైదరాబాద్ ఆ తర్వాత వరుసగా రెండింటిలో పరాజయం చవిచూసింది. ఈ పరిస్థితుల్లో ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతాతో జరిగే పోరు సన్‌రైజర్స్‌కు సవాల్‌గా మారింది. బ్యాటింగ్ వైఫల్యం జట్టుకు ఇబ్బందిగా తయారైంది. తొలి మ్యాచ్‌లో తప్ప బ్యాటర్లు ఆశించిన స్థాయిలో రాణించలేక పోయారు. దీని ప్రభావం సన్‌రైజర్స్‌పై బాగానే పడింది. కోల్‌కతాతో జరిగే మ్యాచ్‌లోనైనా బ్యాటర్లు తమ తమ బ్యాట్‌లకు పని చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక నైట్‌రైడర్స్‌కు కూడా మ్యాచ్ కీలకంగా మారింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కోల్‌కతా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేక పోతోంది. మూడు మ్యాచుల్లో ఒక్క దాంట్లో మాత్రమే విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో కోల్‌కతా అట్టడుగు స్థానంలో కొనసాగుతోంది. ఓపెనర్లే కీలకం.. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌కు ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లు కీలకంగా మారారు. జట్టుకు శు భారంభం అందించాల్సిన బాధ్యత వీరిపై నెలకొంది. ఈ సీజన్‌లో అభిషేక్ ఆశించిన స్థాయిలో బ్యాట్‌ను ఝులిపించలేక పోతున్నాడు. మూడు మ్యాచుల్లోనూ విఫలమయ్యాడు. అతని వైఫల్యం జట్టుకు ప్రతికూలంగా తయారైంది. ఇకపై జరిగే మ్యాచుల్లోనైనా అభిషేక్ మెరుగైన బ్యాటింగ్‌ను కనబరచాల్సిన అవసరం ఉంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా కలిగిన అభిషేక్ తన మార్క్ బ్యాటింగ్‌తో చెలరేగితే జట్టు బ్యాటింగ్ కష్టాలు చాలా వరకు తీరిపోతాయి. ట్రావిస్ హెడ్ ఫామ్‌లో ఉండడం సన్‌రైజర్స్‌కు కలిసివచ్చే అంశంగా చెప్పాలి. ఈ మ్యాచ్‌లో కూడా అతనిపై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. అభిషేక్‌తో కలిసి జట్టుకు కళ్లు చెదిరే ఆరంభాన్ని అందించాల్సిన బాధ్యత హెడ్‌పై ఉంది. అతను దీనిలో ఎంత వరకు సఫలమవుతాడో వేచి చూడాల్సిందే.



## నాకు ఆఫర్ రావడంతో గోవాకు మారాను

టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్ ముంబయి జట్టును వీడాడు. ముంబయిని వీడి గోవా జట్టులో చేరుతానని యశస్వి జైస్వాల్ ప్రకటించాడు. ఒక్కసారిగా క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. గోవా నుంచి తనకు మంచి ఆఫర్ రావడంతో మారనని జైస్వాల్ వివరణ ఇచ్చాడు. తాజాగా యశస్వి జైస్వాల్ మీడియాలో మాట్లాడారు. జీవితాంత ముంబయి క్రికెట్ అసోసియేషన్‌కు రుణపడి ఉంటానని టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్ తెలిపాడు. ముంబయి నగరమే తనన ఇలా మార్చిందని, ఈ నిర్ణయం తీసుకోవడం చాలా కష్టంగా ఉందని చెప్పారు. గోవా తనకు అద్భుతమైన అవకాశం ఇచ్చిందని, నాయకత్వ పాత్ర పోషించాలని అడిగిందని, అందుకే గోవా జట్టులో వెళ్తున్నానని ప్రకటించాడు. తొలి ప్రాధాన్యం మాత్రం టీమిండియా జట్టుకే ఇస్తానని, జాతీయ జట్టుకు ఆడనప్పుడు మాత్రమే గోవా తరుపున ఆడాతానని స్పష్టం చేశాడు. తనకు వచ్చి ప్రతి అవకాశాన్ని ఒడిసిపట్టకున్నానని జైస్వాల్ ధీమా వ్యక్తం చేశారు.



## ఒంటిచేత్తో అదిరిపోయే క్యాచ్ అందుకున్న ఆజాముడు!



న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో బాబర్ అజామ్ ఒంటిచేత్తో అద్భుతమైన క్యాచ్‌తో ఆకట్టుకున్నాడు. 9వ ఓవర్‌లో మహ్మద్ వసీం బౌలింగ్‌లో కవర్స్ వద్ద గాల్లోకి ఎగిరి బంతిని ఒంటిచేత్తో అందుకున్న అతని ఫీల్డింగ్ ప్రతిభకు అభిమానులు ఆశ్చర్యపోయారు. ఈ క్యాచ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ బాబర్ అజామ్ ట్రెండింగ్ అయ్యాడు. అయితే, మ్యాచ్‌లో పాకిస్తాన్ 208 పరుగులకే ఆలౌట్ అయ్యి 84 పరుగుల తేడాతో ఓడిపోయింది. హామిల్టన్‌లోని సెడాన్ పార్క్ వేదికగా పాకిస్తాన్, న్యూజిలాండ్ మధ్య జరిగిన రెండో వన్డేలో పాకిస్తాన్ తడబడ్డప్పటికీ, బాబర్ అజామ్ తన అద్భుతమైన ఫీల్డింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. బ్యాటింగ్‌లో నిలకడగా రాణించే బాబర్, ఫీల్డింగ్‌లోనూ తన సత్తా చాటుతూ అద్భుతమైన ఒంటిచేత్తో క్యాచ్‌తో అభిమానులను ఉర్రూతలూగించాడు. ఈ క్యాచ్‌ను చూసిన అభిమానులు, మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు ఆశ్చర్యానికి గురయ్యారు. "ఇది క్యాచ్ ఆఫ్ ది సెంచరీ!" అని పలువురు ప్రశంసించారు. న్యూజిలాండ్ టాప్ ఆర్డర్ దూకుడుగా ఆడుతున్న సమయంలో, 9వ ఓవర్‌లో మూడో బంతికి ఈ అద్భుతమైన దృశ్యం కనిపించింది. మహ్మద్ వసీం జూనియర్ బౌలింగ్‌లో కివీస్ ఓపెనర్ రైస్ మారియు ఫ్లిక్ చేయడానికి ప్రయత్నించగా, బంతి లీడింగ్ ఎడ్జ్ తీసుకొని ఆఫ్-సైడ్ వైపుకు ఎగిరిపోయింది. కవర్స్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న బాబర్ తన కుడివైపు గాల్లోకి ఎగిరి, ఒంటిచేత్తో అద్భుతంగా క్యాచ్ పట్టాడు. ఈ క్యాచ్‌ను చూసిన ప్రేక్షకులు ఒక్కసారిగా ఆనందంతో కేరింతలు కొట్టారు. ఈ అద్భుతమైన క్యాచ్‌తో బాబర్ అజామ్ మైదానంలో తన నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకున్నాడు. ఫీల్డింగ్‌లో పాకిస్తాన్ జట్టు బలహీనంగా ఉందన్న విమర్శలకు ఈ క్యాచ్ సరైన సమాధానంగా నిలిచింది. బాబర్ కేవలం బ్యాటింగ్‌లోనే కాకుండా, ఫీల్డింగ్‌లోనూ మిగతా క్రికెటర్లకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. ఈ అద్భుతమైన క్యాచ్ కేవలం మైదానంలోనే కాకుండా, సోషల్ మీడియాలోనూ విపరీతంగా వైరల్ అయింది. అభిమానులు బాబర్ అజామ్ ఫీల్డింగ్‌ను పొగుడుతూ దీఘఝితీూఆఓఝఎజఖఎష్ట్ర అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ చేయించారు. భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ సహా అనేక మంది క్రికెట్ నిపుణులు ఈ క్యాచ్‌పై ప్రశంసలు కురిపించారు. ఒక అభిమాని ట్వీట్ చేస్తూ "బాబర్ అజామ్ సిరీస్‌లో రాణించకపోయినా, ఈ ఒక్క క్యాచ్‌తో అందరి హృదయాలను గెలుచుకున్నాడు" అని పేర్కొన్నారు. మరొకరైతే "ఇది ఏదైనా ఐసీసీ టోర్నమెంట్‌లో జరిగి ఉంటే, ఈ క్యాచ్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కించుకునేదే!" అని కామెంట్ చేశారు. కానీ, బాబర్ అజామ్ క్యాచ్ వార్తల్లో నిలిచినప్పటికీ, మ్యాచ్ పాకిస్తాన్ జట్టుకు అనుకూలంగా సాగలేదు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ మిచెల్ హే 78 బంతుల్లో 99 పరుగులు చేసి జట్టును భారీ స్కోర్‌కి తీసుకెళ్లాడులి. చివరి బంతికి ఫోర్ కొట్టినప్పటికీ, అతను సెంచరీ మిస్ చేసుకోవడం క్రికెట్ అభిమానులకు నిరాశ కలిగించింది. 292 పరుగుల లక్ష్యాన్ని చేధించేందుకు పాకిస్తాన్ బరిలోకి దిగింది. అయితే టాప్ ఆర్డర్ పూర్తిగా విఫలమైంది. బాబర్ అజామ్ ఒక్క పరుగుకే ఔటయ్యాడు. ఫహీమ్ అష్రఫ్ (73), కన్కషన్ సబ్ నసీమ్ షా (51) తప్ప మిగతా బ్యాట్స్‌మెన్ పెద్దగా పోరాటం చేయలేకపోయారు. పాకిస్తాన్ 41.2 ఓవర్లలో 208 పరుగులకు ఆలౌటైంది, దీంతో న్యూజిలాండ్ 84 పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది.

## కోహ్లీ అంటే సిరాజ్‌కి ఎంత ఇష్టమో గిల్ రియాక్షన్ చూస్తే తెలుస్తుంది!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 14వ మ్యాచ్ మరపురాని క్షణాలకు సాక్షిగా నిలిచింది. ప్రత్యేకత ఏమిటంటే ఇందులో ఉపాధ్యాయుడు మరియు విద్యార్థి మధ్య ముఖాముఖి సమావేశం కూడా ఉంటుంది. అంటే, విరాట్ కోహ్లీ, మహమ్మద్ సిరాజ్ మధ్య యుద్ధం. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరియు గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ బౌలింగ్ ఎంచుకున్నాడు. మొదటి ఓవర్ వేయడానికి అతను బంతిని మహమ్మద్ సిరాజ్ కు ఇచ్చాడు.మహమ్మద్ సిరాజ్ వేసిన మొదటి ఓవర్ లోని మొదటి బంతిని ఫిల్ సాల్ట్ ఎదుర్కొన్నాడు. అతను ఒక పరుగు చేసి విరాట్ కోహ్లీకి స్ట్రైక్ కూడా ఇచ్చాడు. కానీ రెండవ బంతిని వేయడానికి ముందు, మహమ్మద్ సిరాజ్ భావోద్వేగానికి గురయ్యాడు. ఎందుకంటే మహమ్మద్ సిరాజ్ తన గురువు విరాట్ కోహ్లీకి బౌలింగ్ చేయడానికి సిద్ధంగా ఉండటం ఇదే మొదటిసారి. ఈ భావోద్వేగంతో పరిగెత్తుకుంటూ వచ్చిన సిరాజ్ బౌలింగ్‌ను సగంలోనే ఆపేశాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మహ్మద్ సిరాజ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున 7 సంవత్సరాలు ఆడాడు. ఈసారి సిరాజ్ కు మద్దతుగా నిలిచిన వ్యక్తి విరాట్ కోహ్లీ. కోహ్లీ పూర్తి మద్దతుతోనే తాను ఈ స్థాయికి చేరుకున్నానని సిరాజ్ చాలాసార్లు చెప్పాడు.ఇప్పుడు, 7 సంవత్సరాల తర్వాత, సిరాజ్ విరాట్ కోహ్లీకి బౌలింగ్ చేశాడు. సిరాజ్ వేసిన బంతిని బౌండరీ కొట్టడం ద్వారా కింగ్ కోహ్లీ తన క్లాసీ బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. కానీ మహ్మద్ సిరాజ్ దేవదత్ పడిక్కల్ మరియు ఫిల్ సాల్ట్ వికెట్లు తీసి ఆర్‌సిబికి తొలి షాక్ ఇచ్చాడు. గుజరాత్ టైటాన్స్ విజయంలో కూడా అతను కీలక పాత్ర పోషించాడు, 4 ఓవర్లలో కేవలం 19 పరుగులకు 3 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిపోయినప్పటికీ ముందుగా బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 169 పరుగులు మాత్రమే చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో గుజరాత్ టైటాన్స్ 17.5 ఓవర్లలో 170 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## తీవ్రవాదుల వేటలో 'జాక్' సరదాలు




డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ వరస బ్లాక్ బస్టర్లు ఇచ్చాక ఏడాది పైనే గ్యాప్ వచ్చేసిన సిద్ధూ జొన్నలగడ్డ కొత్త సినిమా జాక్ ఏప్రిల్ 10 విడుదలకు రెడీ అవుతోంది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ తర్వాత బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించిన మూవీ కావడంతో దీని మీద మంచి అంచనాలు నెలకొన్నాయి. బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటించగా సిద్ధూ మొదటిసారి లవ్, రొమాంటిక్ జానర్ నుంచి బయటికి వచ్చి సీరియస్ టర్న్ తీసుకున్నాడు. అలాని ఫన్ వదిలేయలేదు కానీ కొత్తగా అయితే ట్రై చేస్తున్నాడు. ఇవాళ హైదరాబాద్ లో జరిగిన ఈవెంట్ ద్వారా ట్రైలర్ లాంచ్ జరిగింది. కథేంటో గుట్టు విప్పేశారు. దేశంలో ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్ ఇలా వివిధ ప్రాంతాల్లో నలుగురు కరుడు గట్టిన టెర్రరిస్టులు పాతుకుని పోయి కుట్రలకు ప్లాన్ చేస్తారు. ఇది తెలుసుకున్న సీక్రెట్ ఇంటెలిజెన్స్ బ్యూరో హెడ్ (ప్రకాష్ రాజ్) వాళ్ళను పట్టుకునే లక్ష్యంతో ఒక బృందాన్ని ఏర్పాటు చేస్తాడు. ఇంకోవైపు బయటి ప్రపంచానికి జాలిగా కనిపించే జాక్ (సిద్ధూ జొన్నలగడ్డ) రకరకాల మరువేషాలతో అండర్ కవర్ ఆపరేషన్ చేస్తుంటాడు. ఓ అమ్మాయి (వైష్ణవి చైతన్య) ని ప్రేమలో కూడా పడేస్తాడు. అసలు జాక్ కి ఈ మిషన్ కి సంబంధం ఏంటి, కనిపించకుండా గొంతులు కోసే తీవ్రవాదులను పట్టుకోవడంలో ఏం చేశాడనేది ఇంకో వారంలో తెరమీద చూడాలి. కంటెంట్ పరంగా జాక్ లో వైవిధ్యం కనిపిస్తోంది. తీసుకున్నది తీవ్రమైన బ్యాక్ డ్రాపే అయినా సిద్దు మార్కు కామెడీ టైమింగ్ ని వాడుకుంటూనే యాక్షన్, ఫన్ రెండింటిని దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ బ్యాలన్స్ చేసిన తీరు ఆసక్తి గొలిపేలా ఉంది.

## కాంతార చాప్టర్ 1 వాయిదా.. నిజమేనా?



గత కొన్నేళ్లలో ఇండియన్ బాక్సాఫీస్‌లో అతి పెద్ద సంచలనం అంటే.. కాంతార మూవీనే అని చెప్పాలి. కేవలం రూ.16 కోట్ల బడ్జెట్లో తెరకెక్కిన చిత్రమిది. కన్నడలో చిన్న స్థాయిలో రిలీజైన ఈ సినిమా అక్కడ అద్భుత స్పందన తెచ్చుకుని.. తర్వాత తెలుగు, హిందీ, తమిళ భాషల్లోకి కూడా అనువాదమైంది. ప్రతి చోటా సంచలన వసూళ్లతో దూసుకెళ్లింది. ఏకంగా రూ.400 కోట్ల క్లబ్బులో అడుగు పెట్టింది. ఈ సినిమాతో హీరో కమ్ డైరెక్టర్ రిషబ్ శెట్టి రేంజే మారిపోయింది. పాన్ ఇండియా స్థాయిలో మోస్ట్ వాంటెడ్ హీరో కమ్ డైరెక్టర్ అయిపోయాడు. తెలుగు, హిందీ భాషల్లో భారీ చిత్రాలు ఒప్పుకున్న అతను.. ప్రస్తుతం కాంతార ప్రీక్వెల్ చిత్రీకరణలో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ఈ ఏడాది దసరాకు రిలీజ్ కావాల్సి ఉంది. ఐతే చిత్రీకరణ ఆలస్యం అవుతుండడంతో కాంతార చాప్టర్ 1ను వచ్చే ఏడాదికి వాయిదా వేస్తున్నట్లు కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. ఈ ప్రచారంపై చిత్ర బృందం స్పందించింది. కాంతార చాప్టర్ 1 షూటింగ్ సజావుగానే సాగుతోందని.. ముందు ప్రకటించిన ప్రకారమే ఈ ఏడాది అక్టోబరు 2న ఈ చిత్రాన్ని విడుదల చేస్తామని నిర్మాణ సంస్థ హొంబలే ఫిలిమ్స్ స్పష్టం చేసింది. ఈ సినిమా మీద పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలున్న నేపథ్యంలో ఈసారి చాలా పెద్ద బడ్జెట్లో, భారీస్థాయిలో సినిమాను తీర్చిదిద్దుతోంది రిషబ్ బృందం. కాంతార కథ ఎక్కడి నుంచి మొదలైందో అక్కడ్నుంచి వెనక్కి వెళ్లి.. కాంతార బ్యాక్ స్టోరీని చూపించబోతున్నారు. కాంతారలో హైలైట్ అయిన డివైన్ ఎలిమెంట్స్‌ను కాంతార చాప్టర్ 1 లో మరింత ఎలివేట్ చేసి చూపించనున్నారు. ఇందులో తారాగణం కూడా భారీగానే ఉంటుందట.

## లూసిఫర్ 3 హీరో మోహన్ లాల్ కాదు

కంటెంట్ కన్నా ఎక్కువ వివాదాలతో వార్తల్లో నిలిచిన లూసిఫర్ సీక్వెల్ ఎంపురాన్ 2 తాజాగా ఇరవైకి పైగా కత్తిరింపులు, రెండు నిమిషాల ఫుటేజ్ డిలీట్ తో కొత్త వెర్షన్ తో ప్రదర్శితమవుతున్న సంగతి తెలిసిందే. ఓవర్సీస్ రికార్డులతో పాటు మల్లువుడ్ లో సరికొత్త మైలురాళ్ళు నమోదు చేసిన ఈ గ్యాంగ్ స్టర్ డ్రామా ఇతర భాషల్లో డిజాస్టర్ అయ్యింది. తెలుగు, హిందీ, తమిళ ఆడియన్స్ దీన్ని లైట్ తీసుకున్నారు. మొదటిరోజు ఓ మోస్తరుగా డీసెంట్ వసూళ్లు దక్కాయి కానీ తర్వాత విపరీతంగా నెమ్మదించిపోయింది. పంపిణి చేసిన దిల్ రాజు తెలుగు రాష్ట్రాల్లో భారీ లాభాలు చూసే అవకాశమే లేదని ట్రేడ్ టాక్.ఇదిలా ఉండగా ఇంత రచ్చ జరిగినా మూడో భాగం ఆపడం లేదట. ఎల్3 ది బిగినింగ్ పేరుతో థర్డ్ పార్ట్ ని త్వరలోనే మొదలుపెట్టబోతున్నాడు పృథ్విరాజ్ సుకుమారన్. అయితే ఇందులో హీరో మోహన్ లాల్ కాదు. ఆయన కొడుకు ప్రణవ్ మోహన్ లాల్. 1982 ప్రాంతంలో అబ్రహం ఖురేషి అలియాస్ స్టీఫెన్ నెడుంపల్లి అలియాస్ లూసిఫర్ ముంబై నగరానికి వచ్చి ఏం చేశాడు, ప్రపంచమంతా విస్తరించే మాఫియాని ఎలా గుప్పిట్లో పెట్టుకున్నాడనే పాయింట్ మీద చాలా ఇంటెన్స్ గా తీస్తారట. ఎల్2 ఎండ్ టైటిల్స్ ముందు చూపించిన ఎపిసోడ్ లో రక్తంతో కనిపించిన యువకుడు ప్రణవే. కేవలం కాసేపు మాత్రమే మోహన్ లాల్ ఎల్3 లో ఉంటారట. ఈసారి కాంట్రావర్సి ఎక్కువ కాకుండా స్క్రిప్ట్ స్టేజిలోనే ఎక్కువ జాగ్రత్తలు తీసుకుంటారని తెలిసింది. అయితే ఇలా ఫ్లాష్ బ్యాక్ లో తండ్రి పాత్రను కొడుకు పోషించడం ఇదేమి మొదటిసారి కాదు. గతంలో గాయత్రిలో మోహన్ బాబు, మంచు విష్ణు ఈ ప్రయోగం చేశారు కానీ ఫలితం దక్కలేదు.



## జైలర్ 2... మరీ ఇంత స్పీడ్ ఏంటయ్యా

మన దగ్గరేమో ప్యాన్ ఇండియా సినిమాలు విపరీతమైన ఆలస్యాలకు లోనవుతూ, విడుదల తేదీలు మార్చుకుంటూ నానా తిప్పలు పడుతున్న వైనాన్ని చూస్తున్నాం. దెబ్బకు స్టార్ హీరోలు రెండేళ్లకు ఒక సినిమా రిలీజ్ చేయడమే గగనంగా ఫీలవుతున్నారు. అలాంటిది ఏడు పదుల వయసు దాటిన తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ తగ్గేదేలే సూత్రంతో దూసుకుపోతున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలి లాంటి భారీ బడ్జెట్ చిత్రాన్ని కేవలం ఆరు నెలల వ్యవధిలో పూర్తయ్యేలా చేసిన తలైవా ఇప్పుడు అదే వేగంతో జైలర్ 2 ని పరుగులు పెట్టించబోతున్నారు. ఇది కూడా ఈ ఏడాది చివర్లోగా ఫస్ట్ కాపీ రెడీ అయిపోతుంది.ప్రస్తుతం జైలర్ 2 టీమ్ కేరళ అట్టపాడిలో భారీ సెట్లను నిర్మిస్తోంది. ఇవి ఇంకో నాలుగైదు రోజుల్లో అందుబాటులోకి వస్తాయి. ఏప్రిల్ 10 నుంచి ఏకధాటిగా ఇక్కడ పెద్ద షెడ్యూల్ చేయబోతున్నారు. రజిని పాత్రకు సంబంధించిన ఎపిసోడ్లని కేవలం 15 నుంచి 20 రోజుల్లోపే పూర్తి చేసేలా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ పక్కా ప్రణాళికతో ఉన్నట్టు సమాచారం. కీలక క్యాస్టింగ్ మొత్తం ఇందులో పాల్గొనబోతున్నారు. మండుటెండల్లో ఇంత సుదీర్ఘమైన షూట్ కు మామూలుగా యూత్ హీరోలే జంకుతారు. అలాంటిది రజనీకాంత్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం మాములు విషయం కాదు. తర్వాత చిత్రీకరణ చెన్నైకి షిఫ్ట్ అవుతుందట. చెన్నై వర్గాల కథనం ప్రకారం జైలర్ 2 వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ చేసే ఆలోచనలో సన్ పిక్చర్స్ ఉందని సమాచారం. అయితే అదే సమయంలో విజయ్ చివరి సినిమా జన నాయగన్ ఉండటం వల్ల క్లాష్ వద్దని రజిని సూచించడంతో మార్చి ఆప్షన్ వైపు చూస్తున్నారని తెలిసింది.

## పూరిపై దండెత్తుతున్న తమిళ ఫ్యాన్స్

ఒకప్పుడు తెలుగులో భారీ విజయాలు అందుకున్న పూరి జగన్నాథ్.. గత దశాబ్ద కాలంగా తీవ్రంగా ఇబ్బంది పడుతున్న సంగతి తెలిసిందే. 'టెంపర్' తర్వాత ఆయనకు దక్కిన ఏకైక హిట్ 'ఇస్మార్ట్ శంకర్' మాత్రమే. కానీ అది కూడా ఫ్లూక్ హిట్ అనిపించేలా తర్వాత తీసిన 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' చిత్రాలు డిజాస్టర్లు అయ్యాయి. దీంతో ఆయనతో పని చేయడానికి మిడ్ రేంజ్ తెలుగు హీరోలు కూడా వెనుకంజ వేస్తున్న పరిస్థితి. దీంతో ఆయన వేరే భాషా హీరోల వైపు చూశారు. కొందరు బాలీవుడ్ హీరోలను ట్రై చేసి ఫెయిలైన పూరి.. ఇటీవలే విజయ్ సేతుపతితో సినిమాను ఓకే చేయించుకున్నాడు. వీరి కలయికలో సినిమా అతి త్వరలోనే సెట్స్ మీదికి వెళ్లబోతోంది. పూరితో కలిసి విజయ్ సేతుపతి దిగిన ఫొటో బయటికి రావడంతో ఈ ప్రాజెక్టు కన్ఫమ్ అయిందని తేలిపోయింది. ఐతే ఈ అప్‌డేట్ బయటికి వచ్చినప్పటి నుంచి తమిళ సినీ అభిమానులు సోషల్ మీడియాలో గొడవ గొడవ చేస్తున్నారు. గత ఏడాది 'మహారాజా'తో బ్లాక్ బస్టర్ కొట్టాడు సేతుపతి. దాని తర్వాత హీరోగా ఓకే చేసిన కొత్త చిత్రం పూరీదే. ఇంత మంచి విజయం దక్కాక పోయి పోయి డిజాస్టర్లలో ఉన్న పూరీతో సినిమా ఏంటి అని వాళ్లు సేతుపతిని ప్రశ్నిస్తున్నారు. కొందరు తమిళ మీడియా వాళ్లు కూడా పూరితో సేతుపతి జట్టు కట్టడంపై ఎద్దేవా చేస్తూ పోస్టులు పెట్టి తమిళ అభిమానులను రెచ్చగొడుతున్నారు. పూరీని కించపరిచేలా పోస్టులు పెడుతున్నారు. ఒక అభిమాని అయితే పూరి మీద దారుణంగా కామెంట్ చేయగా.. శాంతను భాగ్యరాజ్ అనే నటుడు అతణ్ని మందలిస్తూ రిప్లై ఇచ్చాడు. పూరి లాంటి పెద్ద దర్శకుడి గురించి అలా మాట్లాడొద్దని అతడికి హితవు పలికాడు. దీంతో ఆ వ్యక్తి పోస్టు డెలీట్ చేశాడు. కానీ ఇలా చాలామంది పూరి మీద నెగెటివిటీ చూపిస్తూ.. సేతుపతిని నిలదీస్తూనే ఉన్నారు. వీళ్లందరికీ పూరి తన సినిమాతో బదులు చెబుతారేమో చూడాలి.

## చైతూ మైల్‌స్టోన్ మూవీ.. కొత్త దర్శకుడితో?

అక్కినేని నాగచైతన్యకు చాలా కాలానికి ఓ మంచి హిట్ పడడంతో ఊపిరి పీల్చుకున్నారు. థాంక్యూ, కస్టడీ లాంటి డిజాస్టర్ల తర్వాత చైతూ నుంచి ఈ ఏడాది వచ్చిన 'తండేల్' బాక్సాఫీస్ దగ్గర మంచి ఫలితాన్నే అందుకుంది. ఈ ఉత్సాహంలో చైతూ తన కెరీర్లోనే అత్యధిక బడ్జెట్లో తెరకెక్కుతున్న సినిమా చిత్రీకరణలో పాల్గొంటున్నాడు. 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ దండు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. 'విరూపాక్ష' తరహాలోనే ఇది కూడా మిస్టిక్ థ్రిల్లరే. ఇది చైతూకు 24వ చిత్రం.దీని తర్వాత చైతూ కెరీర్లో మైల్ స్టోన్ మూవీ అయిన 25వ చిత్రానికి దర్శకుడు ఖరారైనట్లు సమాచారం. ఈ స్పెషల్ ప్రాజెక్టును కిశోర్ అనే కొత్త దర్శకుడి చేతికి అప్పగించారట. అతను చెప్పిన కథకు ఇటీవలే చైతూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచాచారం. 25వ చిత్రం కోసం కొంత కాలంగా కథలు వింటున్నాడు చైతూ. ఐతే కొత్త దర్శకుడైన కిశోర్ ఓ వెరైటీ కథతో చైతూను మెప్పించినట్లు సమాచారం. కమర్షియల్ టచ్ ఉంటూనే కొత్తగా ఉండే సినిమా ఇదట. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్‌లోనే చేద్దామని కూడా చూస్తున్నారట. లేదంటే ఏదైనా బయటి బేనర్ కూడా రంగంలోకి దిగొచ్చు. మరోవైపు చైతూ తండ్రి నాగార్జున ఇంకా పెద్ద మైలురాయి ముంగిట నిలిచారు. హీరోగా ఆయన వందో చిత్రం గురించి చాన్నాళ్లుగా చర్చ జరుగుతోంది. తమిళ దర్శకుడైన నవీన్ ఆ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తాడని వార్తలొచ్చాయి. కానీ ఇంకా ఏదీ ఖరారు కాలేదు. నాగ్ 100వ సినిమా, చైతూ 25వ సినిమా దాదాపుగా ఒకే సమయంలో సెట్స్ మీదికి వెళ్లేలా కనిపిస్తున్నాయి. ఈ ఏడాది ద్వితీయార్థంలో ఇవి పట్టాలెక్కొచ్చు.

